ప్రజా కలం Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily  తెలుగు దినపత్రిక

ఆదివారం | 19-01- 2025 | సంపుటి: 15 , సంచిక: 290 | నిజామాబాద్ | పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆


Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526


# రాష్ట్రంలో భారీ పెట్టుబడి

## రూ.3500 కోట్ల పెట్టుబడికి ఎస్టీ టెలీమీడియా సిద్ధం



- 100 మెగావాట్ల సామర్థ్యంతో ముచ్చర్లలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు
- సింగపూర్‌లో సీఎం రేవంత్ సమక్షంలో ఒప్పందం
- ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రాజెక్టుకు సహకరిస్తామని హామీ ఇచ్చిన ఆ దేశ వాణిజ్య మంత్రి గ్రేస్ ఫు హైయిన్
- సెమీ కండక్టర్ల రంగంలో పెట్టుబడులు పెట్టండి
- పారిశ్రామికవేత్తల భేటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్, జనవరి 18: రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు.. సింగపూర్ ప్రధాన కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ఎస్టీ టెలీమీడియా సంసిద్ధత వ్యక్తం చేసింది. ఫోర్త్ సిటీ ముచ్చర్ల సమీపంలోని మీరాన్‌పేటలో డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ నేతృత్వంలోని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారుల బృందం శనివారం ఎస్టీ టెలీమీడియా ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. ఎస్టీ టెలీమీడియాగ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్, ఇతర ఉన్నతాధికారులతో చర్చలు జరిపింది. ఈ సందర్భంగానే సంస్థ సీఈవో.. 100 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను హైదరాబాద్‌లో రూ.3500 కోట్ల పెట్టుబడితో నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ఈమేరకు.. సీఎం రేవంత్ సమక్షంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సంస్థ బ్రూనో లోపెజ్ ఎంవోయూపై సంతకాలు చేశారు.

తరువాయి 2వ పేజీలో...



# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య 18

- నిర్ధారిస్తూ లేఖ విడుదల చేసిన మావోయిస్టులు
- 12 మంది చనిపోయినట్లు పోలీసుల ప్రకటన

వరంగల్ జనవరి 18 (ప్రజాకలం ప్రతినిధి): ఛత్తీస్‌గఢ్ లోని దక్షిణ బస్తర్ మారేడుబాక అడవుల్లో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన మావోయిస్టుల సంఖ్య 12 కాదా? మొత్తం 18 మంది చనిపోయారా? వీరిలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారా? ఈ ప్రశ్నలకు మావోయిస్టు పార్టీ ఔననే పేర్కొంటూ దక్షిణ బస్తర్ కార్యదర్శి గంగా పేరుతో శనివారం మీడియాకు ఓ లేఖ పంపింది. అంతేకాదు.. ఈ ఎన్‌కౌంటర్‌లో పోలీసుల వైపు కూడా మరణాలు నమోదయ్యాయని, దామోదర్ వీరోచితంగా పోరాడి, అమరుడయ్యారని ఆ లేఖలో వెల్లడించింది. అయితే.. అటు ఛత్తీస్‌గఢ్ , ఇటు తెలంగాణ పోలీసులు మాత్రం ఈ విషయాన్ని ధ్రువీకరించడం లేదు. చనిపోయిన మావోయిస్టుల్లో పెద్ద నాయకులెవరూ లేరని తెలిపారు. శనివారం మధ్యాహ్నం దక్షిణ బస్తర్ కమిటీ కార్యదర్శి గంగా పేరుతో మీడియాకు విడుదలైన ప్రెస్‌నోట్‌లో.. "12 మంది చనిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే.. మొత్తం 18 మంది చనిపోయారు.

తరువాయి 2వ పేజీలో...



# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయం

- హైదరాబాద్‌లో వీధి లైట్ల మరమ్మతుకూ పైసలివ్వట్లే..
- రాష్ట్రాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ అప్పుల్లో ముంచాయి
- మెట్రో, ఆర్ఆర్ఆర్‌కు కేంద్ర సర్కారు నిధులిస్తోంది
- కేటీఆర్ సుప్రీం కోర్టు జడ్జి అయిపోయినట్లుంది: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 18 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణను బీఆర్ఎస్ ప్రభు త్వం అప్పుల కుప్పగా మారిస్తే, కాంగ్రెస్ సర్కారు దివాళా తీయిస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. విశ్వనగరంగా ప్రచా రం చేస్తున్న హైదరాబాద్‌లో వీధిలైట్ల మరమ్మతులకు కూడా డబ్బులు ఇవ్వలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. చివరకు మద్యం ఆదాయాన్ని కూడా ప్రభుత్వం మళ్లించిందంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థమవుతోందన్నారు. శనివారం, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. సంక్షేమ పథకాలకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ఉచితాలకు తాము వ్యతిరేకమని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఏ ప్రభుత్వమైనా ఆదాయం, ఖర్చులను బేరీజు వేసుకుని సంక్షేమ పథకాలను అమలు చేయాలని పేర్కొన్నారు. కేంద్రంలో ఆర్థిక పరిస్థితి బాగుందని.. అందుకే దేశవ్యాప్తంగా 83 కోట్ల మంది పేదలకు ఉచితంగా బియ్యం ఇస్తున్నామని చెప్పారు. ఒక పార్టీ నుంచి గెలిచిన సభ్యుడు ఆ పార్టీకి రాజీనామా చేస్తేనే మరో పార్టీలోకి చేర్చుకోవాలన్న షరతు విధిస్తేనే ఫిరాయింపులకు చెక్‌పడుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగంగా మెట్రోరైల్ రెండో దశ, రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్ రైల్ వంటి ప్రాజెక్టులను సా ధించేందుకు చొరవ చూపాలని సీఎం రేవంత్ చేసిన విజ్ఞప్తిపై కిషన్‌రెడ్డి స్పందించారు.

తరువాయి 2వ పేజీలో...



## తప్పుడు ప్రచారంతోనే బీఆర్ఎస్ పదేళ్ల పాలన

### రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు: భట్టి

హైదరాబాద్, జనవరి 18 (ప్రజాకలం ప్రతినిధి): "ఇచ్చిన ప్రతి గ్యారెంటీని అమలు చేస్తున్నాం. కానీ అర గ్యారెంటీ అమలు చేశామని విపక్ష నేతలు విమర్శలు చేస్తున్నారు. అబద్ధాల మీదే బీఆర్ఎస్ పుట్టింది. వాళ్లు అధికారంలో ఉన్నంతకాలం అబద్ధపు ప్రచారం చేసుకుని బతికారు.

తరువాయి 2వ పేజీలో...

## ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఏపీ మంత్రి లోకేశ్

# అసంతృప్తి

- గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడంపై అసహనం
- సొంత నిధులతో మరమ్మతులకు సిబ్బందికి ఆదేశాలు
- వర్ధంతి సందర్భంగా టీడీపీ వ్యవస్థాపకుడికి నివాళులు
- తరలివచ్చిన కుటుంబసభ్యులు, అభిమానులు, నేతలు



2లో


# శ్రీ చిత్తారమ్మ దేవి జాతర

19-01-2025 ఆదివారం

గాజుల రామారం గ్రామంలో నెలకొని యున్న
శ్రీ చిత్తారమ్మ దేవి జాతర
స్వర్ణోత్సవాలు ( 50వ సంవత్సరము)
తేది.19.01.2025
ఆదివారం రోజున జరుగును.
ఉదయం 3 గం.లకు అభిషేకం,
ఉ. 4.00 గం.లకు విజయ దర్శనం
తలంబ్రాలతో ( ఒడి బియ్యం),
అమ్మవారి పూజలు ప్రారంభమగును.
ఉ.11.00 గం.లకు అమ్మవారి
బోనములు తీయుదురు.
మ.3.00 గం.లకు రథము
ఊరేగింపు, వినోద ప్రదర్శనలు
నిర్వహించబడును



20.1.2025 ఉ. 11.00 గం.లకు.
రంగం దివ్యవాణి
21,22,23,24 తేదీలలో
కుంకుమార్చనలు జరుగును.

తేది: 25.01.2025 ఉ.11 గం.లకు అన్నదాన కార్యక్రమం జరుగును.

జనవరి 25 వరకు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరుగును

కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనగలరని మనవి

ఇట్లు
ఆలయ కమిటీ
గాజులరామారం, గాజులరామారం సర్కిల్
గ్రేటర్ హైద్రాబాద్, మేడ్చల్ జిల్లా

# రాష్ట్రంలో భారీ పెట్టుబడి

మొదటి పేజీ తరువాయి...

డేటా సెంటర్ల నిర్వహణలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఎస్టీ టెలీమీడియాకు ఇప్పటికే చైనా, యుకే, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా, థాయ్‌లాండ్, మలేసియా, ఫిలిప్పీన్స్‌లో డేటా సెంటర్లు ఉన్నాయి. భారత్‌లోనూ హైదరాబాద్‌లోని హైటెక్‌సిటీలో 8 మెగావాట్ల డేటా సెంటర్‌తోపాటు 10 నగరాల్లో డేటా సెంటర్లను కలిగి ఉంది. ముచ్చర్లలో నిర్మించబోయే డేటా సెంటర్ దేశంలోనే అతిపెద్ద సెంటర్లలో ఒకటిగా ఉంటుందని.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా దాని సామర్థ్యాన్ని పెంచుతామని కంపెనీ వెల్లడించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే హైదరాబాద్ డేటా సెంటర్లకు రాజధానిగా అవతరిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేయటం గౌరవంగా ఉందని బ్రూనో లోపెజ్ పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలు సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని కొనియాడారు. ఇక.. ప్రపంచానికి హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్‌గా మారుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత రంగాల్లో వస్తున్న వినూత్న మార్పుల్లో హైదరాబాద్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

**పరస్పర సహకారం..**

సింగపూర్‌లో పర్యటిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధుల బృందం శనివారం ఆ దేశ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాల గురించి వివరించగా.. ప్రభుత్వానికి సహకారంపై ఆమె సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఆమె ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు.

**పారిశ్రామికవేత్తలతో..**

తెలంగాణలో భారీ వ్యాపార అవకాశాలున్న సెమీ కండక్టర్ల రంగంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సింగపూర్ పారిశ్రామికవేత్తలను కోరారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న ఆధునిక మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అనుకూల విధానాల గురించి తెలిపేందుకు శనివారం ఆయన సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎసఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎస్ఎసఐఏ చైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ చైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సెమీకండక్టర్ల రంగంలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతుందని వారు తెలిపారు.

**రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి**

సొంత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని, రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో స్థిరపడ్డ ప్రవాస తెలంగాణ వాసులను కోరారు. సింగపూర్ పర్యటనలో ఉన్న ఆయన.. మంత్రి శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులతో కలిసి తెలంగాణ సాంస్కృతిక సంఘం ఏర్పాటుచేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. సింగపూర్ అభివృద్ధిలో తెలంగాణ వాసుల భాగస్వామ్యం ఉండటం సంతోషంగా ఉందని పేర్కొన్న సీఎం.. పారిశ్రామిక అభివృద్ధిలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు.

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో

# మృతుల సంఖ్య 18

మొదటి పేజీ తరువాయి...

ఆరు మృతదేహాలను మా వెంట తీసుకెళ్లాం. మృతుల్లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చొక్కారావు అలియాస్ దామోదర్, హంగి, దేవే, జోగా, నర్సింహారావు ఉన్నారు. దామోదర్‌పై రూ.50 లక్షల రివార్డు ఉంది" అని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ కూడా ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. అయితే.. నక్సల్స్ లేఖను ధ్రువీకరించకుండా.. "18 మంది చనిపోయారని మావోయిస్టులు చెబుతున్నారు. వారిలో దామోదర్ ఉన్నట్లు వారు(నక్సల్స్) అంగీకరిస్తున్నారు" అని పేర్కొన్నారు. కానీ, ఆ వివరాలను ధ్రువీకరించలేదు. తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో(ఎసఐబీ) అధికారులు కూడా ఆ లేఖను ధ్రువీకరించలేదు. "మాకు అందిన సమాచారం ప్రకారం ఆ ఎన్‌కౌంటర్‌లో పెద్ద నాయకులెవరూ లేరు. నర్సింహారావు అనే తెలుగు మావోయిస్టు మృతిచెందినట్లు నిర్ధారణ అయ్యింది" అని స్పష్టం చేశారు.

**ఎవరీ దామోదర్?**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే బతుకమ్మ-ఎల్లయ్య దంపతులకు చిన్న కుమారుడు బడే చొక్కారావు అలియాస్ దామోదర్ స్కూలులో చదవుతున్నప్పుడే.. అతని పెదనాన్న కుమారులు బడే నాగేశ్వర్‌రావు, పూర్ణచందర్ నక్సలిజం వైపు మళ్లారు. వారి ప్రభావం దామోదర్‌పై పడి.. గోవిందరావుపేటలో ఇంటర్ చదువుతున్నప్పుడు అప్పటి పీపుల్స్‌వార్ అనుబంధ సంస్థ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎసయూ)లో వరంగల్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 1993లో అజ్ఞాత దళంలో చేరారు. అంచెలంచెలుగా ఎదిగి.. తెలంగాణ యాక్షన్ టీమ్ కమాండర్‌గా పనిచేశారు. 2021లో కొవిడ్ సమయంలో యాప నారాయణ అలియాస్ హరిభూషణ మరణంతో రెండేళ్ల పాటు మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి స్థానం ఖాళీగా ఉంది. కేంద్ర కమిటీ ఆదేశాలతో దామోదర్ 2023 జనవరిలో ఆ బాధ్యతలను స్వీకరించారు. దామోదర్ మరణించాడనే ప్రచారంతో ఆయన కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**22 మంది మిలీషియా సభ్యుల లొంగుబాటు**

ఛత్తీస్‌గఢ్ లోని సుకుమా జిల్లా ఎర్రపల్లికి చెందిన 22 మంది మిలీషియా సభ్యులు శనివారం భద్రాద్రి-కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజ్ ఎదుట లొంగిపోయారు. వీరిని అన్నిరకాలుగా ఆదుకుంటామని ఎస్పీ ఈ సందర్భంగా ప్రకటించారు. చర్ల పోలీసస్టేషన్‌లో సీఐ రాజువర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన అజ్ఞాత దళ సభ్యుల కుటుంబీకులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా మిలీషియా సభ్యులు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఏడాది కాలంలో తెలంగాణలో మావోయిస్టుల సంఖ్య తగ్గిందన్నారు. గతంలో 36 మంది నక్సల్స్ ఉండగా.. ఇప్పుడు వారి సంఖ్య నాలుగుకు చేరిందని పేర్కొన్నారు. భద్రాద్రి-కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్, సభ్యులు మధు, వెంకటేశ్, చంద్రన్న కూడా పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు.

నక్సల్స్ కుటుంబ సభ్యులు, లొంగిపోయిన మిలీషియా సభ్యులతో కలిసి ఎస్పీ సహపంక్తి భోజనం చేశారు.

# తప్పుడు ప్రచారంతోనే బీఆర్ఎస్ పదేళ్ల పాలన

మొదటి పేజీ తరువాయి...

వాళ్లు పరిష్కరించలేని సమస్యలను కూడా మేం పరిష్కరిస్తున్నాం" అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద ఉత్తర డిస్కమ్(ఎన్పీడీసీఎల్) పరిధిలో ఎంపికైన 92 మంది జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లకు నియామక పత్రాలను, ట్రాన్స్‌కోలో 20 మందికి కారుణ్య నియామక పత్రాలను ఉప ముఖ్యమంత్రి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏడు లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ప్రస్తుతం తాము ఆ అప్పులనుంచి రాష్ట్రాన్ని బయటకు తీసుకువస్తున్నామని చెప్పారు. లక్షలాది మంది ఉద్యోగులకు 1వ తేదీనే వేతనాలు ఇచ్చే పరిస్థితిని తెచ్చామన్నారు. ఏడాదికాలంలోనే 56 వేల మందికి ఉద్యోగాలిచ్చామని చెప్పారు. "రుణమాఫీ జరిగిందోలేదో?.. రూ. 500కు గ్యాస్ సిలిండర్ వస్తోందో లేదో గ్రామాల్లో తిరిగి పరిశీలించుకోవాలి" అని సూచించారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి రైతు భరోసాతో పాటు భూములు లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు సహాయం అందించనున్నామని తెలిపారు. కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని ఆయన చెప్పారు.

**సంక్షేమంతోపాటు మౌలిక వసతులపైనా దృష్టి**

తమ ప్రభుత్వం సంక్షేమంతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు కూడా నిధులు కేటాయిస్తోందని భట్టి తెలిపారు.

దుబారా ఖర్చులు చేయకుండా సంపదను పెంచి ప్రతి పైసా పేదలకే పంచుతామని చె ప్పారు. రాష్ట్ర అభివృద్ధి, జీడీపీ విద్యుత్ శాఖతో ముడిపడి ఉందని, నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యుత్‌శాఖలో 1912 టోల్‌ఫ్రీ నెంబర్ ఇచ్చామని,. ఏ సమస్య వచ్చినా ఫోన్ చేస్తే వెంటనే పరిష్కరిస్తారని ఆయన పేర్కొన్నారు.

**ఏ రాష్ట్రంలో లేని విధంగా రుణమాఫీ: తుమ్మల**

శ్రీశైలం, సాగర్‌లో నిల్వలు తగ్గుతున్నందున్న పక్క రాష్ట్రాన్ని సంప్రదించి మన వాటా దక్కించుకుని రబీకి నీరందేలా చూసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. డిమాండ్‌కు తగ్గట్లుగా విద్యుత్‌ను అందించాలని, ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా నీళ్లందించామనే కీర్తి భట్టికి రావాలని ఆయన చెప్పారు. బడ్జెట్‌లో 35% నిధులను వ్యవసాయ శాఖకు తమ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఏ రాష్ట్రంలో లేనివి ధంగా రూ.30 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని ఆయన చెప్పారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయం

మొదటి పేజీ తరువాయి...

రీజినల్ రింగ్ రోడ్డుకు కేంద్రమే నిధులు మంజూరు చేసిందని చెప్పారు. మెట్రో రెండో దశకు కేంద్ర క్యాబినెట్ ఆమోదంపై తాను బాధ్యత తీసుకుంటానని తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులతో చర్చిస్తానని చెప్పారు. రీజినల్ రింగ్ రైల్ సర్వేకు కేంద్రం నిధులు ఇచ్చిందని, అయితే, రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ చేయలేదని ఆయన అన్నారు.

**త్వరలో 6లక్షల మంది కార్మికులకు కోటి బీమా**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. సుప్రీం కోర్టు జడ్జి అయినట్లు ఉన్నారని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు ఖాయమంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యపై ఆయన స్పందించారు. పునర్విభజన చట్టం ప్రకారమే, ఏపీకి కేంద్రం నిధులు కేటాయిస్తోందని చెప్పారు. రాజ్యాంగ పుస్తకాన్ని జేబులో పెట్టుకుని తిరగడం తప్ప అందులో ఎన్ని పేజీలున్నాయో కూడా రాహుల్ గాంధీకి తెలియదని విమర్శించారు. చిరంజీవిని పార్టీలో చేర్చుకునేందుకు బీజేపీ అగ్రనాయకత్వం ఆలోచిస్తోందంటూ జరుగుతున్న ప్రచారంపై కిషన్‌రెడ్డి స్పందించారు. చిరంజీవి విశాల దృ క్పథం కలిగిన వ్యక్తి అని, ఆయనతో పాటు మిగతా సినీ ప్రముఖులు కూడా వస్తామంటే పిలుస్తామని చెప్పారు. తన శాఖ పరిధిలో 6 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని, వారికి త్వరలోనే రూ.కోటి బీమా సౌకర్యాన్ని కల్పిస్తామని వెల్లడించారు.

**అధ్యక్ష పదవికి ఈటల అర్హులే..**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కావాలంటే పార్టీ సంస్థాగత నియమావళి ప్రకారం, రెండు పర్యాయాలు క్రియాశీల సభ్యత్వం (ఆరేళ్లు) ఉండాలని కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, ఎంపీ ఈటల రాజేందర్ కూడా రేసులో ఉన్నందున ఆయన అర్హులవుతారా..? అన్న ప్రశ్నకు కిషన్‌రెడ్డి సమాధానమిచ్చారు. బీజేపీలో చేరిన తర్వాత ఈటల నాలుగు ఎన్నికల్లో(హుజూరాబాద్ ఉప ఎన్నిక.. గజ్వేల్, హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నిక, మల్కాజిగిరి ఎంపీ ఎన్నిక) పోటీ చేశారని, అందువల్ల ఆయనకు ఈ నిబంధన వర్తించదని తె లిపారు. సంఘ్ నేపథ్యం ఉన్నా, లేకున్నా అధ్యక్షులు కావొచ్చని చెప్పారు. వారం తర్వాత రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని కిషన్‌రెడ్డి వివరించారు.

## ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఏపీ మంత్రి లోకేశ్

# అసంతృప్తి

- గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడంపై అసహనం
- సొంత నిధులతో మరమ్మతులకు సిబ్బందికి ఆదేశాలు
- వర్ధంతి సందర్భంగా టీడీపీ వ్యవస్థాపకుడికి నివాళులు
- తరలివచ్చిన కుటుంబసభ్యులు, అభిమానులు, నేతలు



హైదరాబాద్, జనవరి 18 (ప్రజాకలం ప్రతినిధి):

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ లోపంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన సొంత నిధులతో మరమ్మతులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఎన్టీఆర్ ఘాట్‌లో తల్లి భువనేశ్వరితో కలిసి ఆయన నివాళులర్పించారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గార్డెన్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని చూసి లోకేశ్ అసహనం వ్యక్తం చేశారు. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా ఘాట్ మరమ్మతులు పూర్తి చేయాలని ఆయన తన సిబ్బందిని ఆదేశించారు. 'ఎన్టీఆర్ అంటే కేవలం మూడు అక్షరాలు కాదు.. సినిమాల్లో, రాజకీయాల్లో నంబర్‌వన్‌గా నిలిచిన వ్యక్తి. తెలుగుజాతి చరిత్రలో ఆయన ఓ ప్రభంజనం' అని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించే విషయమై కేంద్రంతో చర్చలు జరుపుతున్నామని.. కచ్చితంగా వస్తుందని ఆశిస్తున్నామన్నారు. తెలంగాణలో టీడీపీని పునర్నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. ఇక్కడ ఒక్క ఎమ్మె ల్యే లేకున్నా స్వచ్ఛందంగా ప్రజలే వచ్చి 1.60 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు. తెలంగాణలో పార్టీ పునర్‌వైభవానికి త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. తెల్లవారుజాము నుంచే ఎన్టీఆర్ ఘాట్‌కు కుటుంబసభ్యులు, అభిమానులు, టీడీపీ నేతల రాక మొదలైంది. ఉదయం 5.30 గంటలకే సినీనటులు జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్‌తో కలసి వచ్చి నివాళులర్పించి కాసేపు ఘాట్ వద్ద కూర్చున్నారు. తర్వాత సినీనటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ తన సోదరుడు రామకృష్ణ, ఇతర నేతలతో కలసి వచ్చి ఘాట్ వద్ద నివాళులర్పించారు.

**ఎన్టీఆర్ పథకాలే వేరే పేర్లతో అమలు: బాలకృష్ణ**

ప్రపంచంలోనే ఎన్టీఆర్‌ను మించిన నటనాచార్యులు ఎవరూ లేరని బాలకృష్ణ అన్నారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందన్నారు. ఎన్టీఆర్ పెట్టిన పథకాలు ఇప్పటికీ పేర్లు మార్చి కొనసాగిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. కులాలకు, మతాలకు అతీతుడైన ఆయన జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళులర్పించిన వారిలో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, టీటీడీ బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి, తెలంగాణ టీడీపీ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్‌కుమార్ గౌడ్ తదితరులున్నారు. ఇటు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరు పట్ల ఎన్టీఆర్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వహణ బాధ్యతలు ఎన్టీఆర్ ట్రస్టుకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

**రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు..**

రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలను ఆయన అభిమాను లు, టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రక్తదానంతో పాటు రోగులకు పండ్ల పంపిణీ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహానికి కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ రేణుకా చౌదరి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారని.. జాతీయ రాజకీయాల్లో కూటమి ఏర్పాటుకు ఆద్యుడని అన్నారు.

# రెవెన్యూ అధికారులకు హద్దే లేకుండా పోయింది: ఈటల రాజేందర్.




కాప్రా జనవరి 18 (ప్రజాకలం ప్రతినిధి):

అరుంధతి నగర్ కాలనీలో ఇళ్లకు కూలగొట్టి, మార్కింగ్ పెట్టారని బాధితులు ఈరోజు ఉదయం షామీర్ పేట్ నివాసానికి వచ్చి చెప్పిన వెంటనే కాలనీకి వెళ్ళి పరిశీలించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ...దేశంలో వివిధ ప్రాంతాల నుంచి పొట్ట చేత పట్టుకుని, కన్నవారిని వదిలిపెట్టి బతుకు తెరువు కోసం వచ్చి నివసించే ప్రాంతం జవహార్ నగర్, బాలాజీ నగర్. నిత్యం కూలిచేసి బతుకుతూ 5వేలకో, పదివేలు జమచేసుకుని జీవో నెంబర్ 58, 59 కింద భూములు కొనుక్కొని ఇల్లు కట్టుకున్నారు.

హుడా అధికారులు వచ్చి మా బౌండరీలో వచ్చాయని బెదిరిస్తున్నారు. రెవెన్యూ అధికారులకు హద్దే లేకుండా పోయింది. ఈ ప్రాంతం కీసర, కాప్రా మండలాల కిందకు వస్తుంది. పాత ఇల్లు కూల్చి కొత్తది కట్టుకుందామన్న, ఖాళీ జాగాలో ఇల్లు కట్టుకోవాలన్న 50 వేల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఇక్కడున్న బ్రోకర్లకు ఇస్తే తప్ప కట్టుకొనివ్వడం లేదు, ఒకవేళ ఆ డబ్బులు ఇవ్వకపోతే వారి ఇల్లు కూలగొట్టే పద్ధతి ఉంది.

హుడా వాళ్ళు వచ్చి ఈ ప్రాంతం మాదే అని మార్కింగ్ చేసి వెళ్తున్నారు, రెవెన్యూ వారు సోమవారం వచ్చి ఒక 100 ఇళ్లయిన కూలగోడతమని బెదిరిస్తున్నారంట. వాళ్ళు మూరు?లు, దుర్మార్గులు, పేదల రక్తం తాగుతున్నారు. ప్రభుత్వం ఏం చేస్తుంది, ఎందుకు ఉంది. కలెక్టర్ గారితో వంద సార్లు మాట్లాడాను. ఈ బాలాజీ నగర్ నేను పుట్టక ముందు నుంచి ఉంది. ఇక్కడికి వచ్చి ప్రజల సమస్యలు పరిష్కరించమని చెప్పడం జరిగింది. అయినవారు నిమ్మకు నీరెత్తనట్టుగా, ప్రజలు బతుకులు మనకు పట్టనట్టుగా ఉన్నారు. ఈ విషయం గురించి రెవెన్యూ మంత్రి గారితో కూడా చర్చించే ప్రయత్నం చేస్తా. ప్రభుత్వం పిచ్చి పని చేస్తే, పేదల జోలికి వచ్చి ఇల్లు కూలగోడితే బి కేర్ఫుల్ అని హెచ్చరిస్తున్నాను. సోమవారం వచ్చి ఇల్లు కూలగొడతా అంటే మీ సంగతేందో చెప్పటానికి నేను ఇక్కడే ఉంటా.

# త్వరలో హౌసింగ్ పాలసీ తీసుకొస్తాం

**-మధ్య తరగతి ప్రజలకు గృహ నిర్మాణం... -మంత్రి పొంగులేటితో హిమాచల్ ప్రదేశ్.**

**-హౌసింగ్ శాఖ మంత్రి రాజేష్ ధర్మాని భేటి -...మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

హైదరాబాద్, జనవరి 18 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్రంలో కొత్తగా తెలంగాణ అఫర్డబుల్ హౌసింగ్ పాలసీని తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్యలో మధ్య తరగతి ప్రజానీకం కోసం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నామని, కనీసం వంద ఎకరాలలో ఈ టౌన్ షిప్ లను నిర్మించి మధ్య తరగతి ప్రజానీకానికి అందుబాటులోకి తేవాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ , టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి ఎస్ . హెచ్. రాజేష్ ధర్మాని సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న గృహనిర్మాణ పథకాల గురించి మంత్రిని అడిగి తెలుసుకున్నారు. గృహనిర్మాణానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి వివరించారు. హౌసింగ్ నియమ నిబంధనల మేరకు, అందుబాటులో వున్న బోర్డు స్థలాలలో కొత్తగా గృహనిర్మాణానికి సంబంధించిన స్కీములను అమలు చేయాలని ఆలోచన చేస్తున్నాం. ప్రవేట్, ప్రభుత్వరంగ భాగస్వామ్యంతో అఫర్డబుల్ గృహ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటున్నాం. హౌసింగ్ బోర్డు కు సంబంధించిన భూముల పరిరక్షణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు వివిధ కోర్టులలో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర పునర్వ్యవస్తీకరణ చట్టం 2014 ననుసరించి ఆస్తుల మరియు అప్పులుపరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలకు శాశ్వత గృహాలు నిర్మించాలన్న సంకల్పంతో వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే మొదటి దశలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చింది. వీలైనంత త్వరలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నాం. లబ్దిదారులే స్వయంగా ఇళ్లు నిర్మించుకునే సౌలభ్యం కల్పించాం.

### దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు

## ఎంపికైన విద్యార్థికి సన్మానం

### - సన్మానించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తుమ్మనపల్లి రాంప్రసాద్



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 18 (ప్రజా కలం)ఈ నెల 7 వ తేదీ మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న మెట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిహో గట్టాడి దత్తాత్రి కూతురు గట్టాడి వర్షిత శనివారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు.వర్షిత ఈనెల 21 తేదీన పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం, తాను ప్రదర్శించబోయే ప్రాజెక్ట్ అంశం సహజ వ్యవసాయ పద్ధతులలో భాగంగాహోమల్టీపర్పస్ క్రాఫ్ట్ ప్రొటెక్టర్ ప్రాజెక్టు విజయం సాధించాలని కోరుకున్నారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎల్లవేళలా విద్యార్థుల పట్ల వారి ,భవిష్యత్తు పట్ల వారికి కావలసిన అవసరాలని ఏర్పాటు చేయడం,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కి కృషి చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి, 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తుమ్మనపల్లి రాంప్రసాద్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్కుల విజయ్ పటేల్, నాయకులు జాజుల రాజగోపాల్ ,కొమిరెడ్డి శేషు , శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.కనకతార, ఉపాధ్యాయులు రత్నాకర్, మారుతి, ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మికులు కార్మిక సంక్షేమ చట్టాలను ఉపయోగించుకోవాలి

### - సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ డి నాగేశ్వరరావు




మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 18 (ప్రజా కలం) పట్టణంలోని మార్కెట్ యార్డులో న్యాయ విజ్ఞాన సదస్సు మండల లీగల్ సేల్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి డి. నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగంలో కార్మికుల కొరకు అనేకరకాల సంక్షేమ చట్టాలు రూపొందించడం జరిగింది వివిధ రంగాలకు చెందిన హమాలి, భవన నిర్మాణ ఆటో వివిధ రంగాలకు చెందిన కార్మికులు సంక్షేమ చట్టాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని కోరారు. కార్మికులు ఇన్సూరెన్సును ఉపయోగించుకొని మరియు డ్రైవింగ్ లైసెన్సులు ఉంచుకోవాలని కోరారు. కార్మికులు తాగుడుకు బానిసలు కావద్దని పిల్లలను మంచిగా చదివించి ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లాలని కోరారు. కార్మికులకు కోర్టు పరంగా ఏవైనా అవసరాలు ఉంటే నేరుగా సంప్రదించాలని ఉచితంగా న్యాయ సేవలు అందజేస్తామని తెలిపారు. డిఎస్పి రాములు మరియు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ కార్మికులు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, చట్టాలను గౌరవించాలని కోరారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కోన గోవర్ధన్ సీనియర్ సివిల్‌కోర్టు జడ్జి డినాగేశ్వరరావు ను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో డీఎస్పీ రాములు, సీఐ నిరంజన్ రెడ్డి, లేబర్ ఆఫీసర్ కృష్ణ సాగర్, ఎస్సైలు కిరణ్ రాజు నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేణు, న్యాయవాదులు వెంకట నరసయ్య, వెంకటస్వామి, మన్నే గంగాధర్, జెడి సుధాకర్, స్రవంతి, శంకర్ రెడ్డి, శంకర్, రాందాసు, శేఖర్,ప్రశాంత్, వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

### అనుమతులు లేకుండా

## ప్లాట్లు ఏర్పాటు చేయరాదు

### - మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 18 (ప్రజా కలం) మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా లేఅవుట్ ప్లాట్లను విక్రయిస్తే వాటి హద్దురాలను తొలగించడం జరుగుతుందని మెట్ పల్లి కమిషనర్ టీ మోహన్ అన్నారు. శనివారం నాడు మున్సిపల్ అధికారులు అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన హద్దు రాళ్లలను, సెట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న పిల్లర్ తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు మేరకే ప్లాట్ల విక్రయాలు నిర్మాణాలను చేపట్టాలన్నారు. అనుమతులు లేకుండా చేపట్టే ఇలాంటి నిర్మాణాలైనా తొలగిస్తామని ఆయన పేర్కొన్నారు. పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేసే లేఔట్ స్థలాలను కొనుగోలు చేసిన వారికి కూడా ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. వినియోగదారులు సైతం వాటిని పరిశీలించి కొనుగోలు చేసుకోవాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో ఒకటో వార్డ్ నాలుగో వార్డ్ లో లేఅవుట్ పర్మిషన్ లేకుండా హద్దురాళ్ళను పాతినందున హద్దురాలను తొలగించారు.అలాగే 20వ వార్డులో ఇంటి నిర్మాణాన్ని సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మాణం చేస్తుండగా రోడ్డుపై వచ్చిన పిల్లర్ ను తొలగించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ రాజేంద్రప్రసాద్, ఎలుమూల శివకృష్ణ, లింబయ్య పాల్గొన్నారు



### భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి గురై

## ఉరివేసుకొని వ్యక్తి మృతి

ఎండపల్లి, జనవరి 18 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన మృతుడు మానుపాటి రమేష్ సాయిలు వయసు (38) సంవత్సరాలు కులం ఎరుకల అను అతను కూలి పని చేసుకొని జీవిస్తున్నాడు అతనికి భార్య పద్మ ఒక కుమారుడు అభిలాష్ (20) ఒక కూతురు అలకనంద (14) ఉన్నారు అతని భార్య అయిన మానుపటి పద్మ లకు సంసార విషయం లో గొడవలు కాగ పద్మ 2017 లో కేసు నమోదు చేసి తన పిల్లలను తీసుకొని తన పుట్టింటికి వెదురుగట్ట గ్రామానికి వెళ్ళిపోయింది. దీనితో మృతుడు కూడా అక్కడికి వెళ్లి తన బార్య పిల్లల తో ఉండేవాడు అప్పుడ డప్పుడు తన సొంత గ్రామం ఎండపల్లి కి వస్తూ తన తల్లి అయిన మానుపటి లచ్చవ్వ తో నా భార్య కాపురానికి ఇక్కడికి రావడం లేదు నన్ను అక్కడే ఉండుమంటుంది కాని నాకు అక్కడ ఉండటం ఇష్టం లేదు అని తన తల్లి తో చెప్పేవాడు దీనితో అతను అక్కడ నుండి వచ్చి గత 4 నెలల నుండి ఎండపల్లి లోనే తన తల్లి తోనే ఉంటున్నాడు గత 3 నెలలుగా తన భార్య కాపురానికి రావడం లేదు నాకు ఒంటరిగా బ్రతకాలని లేదు చనిపోవాలి అనిపిస్తుంది అని తరుచు తన తల్లితో బాధపడుతూ చెపుతూ ఉండేవాడు తేదీ 18.01.2025



శనివారం రోజున మృతుడు తల్లి అయిన మానుపటి లచ్చవ్వ ఉదయం 4:00 గంటలకు నిద్ర లేచి చూడగా మృతుడు రమేష్ ఇంట్లో కనిపించలేదు దీనితో ఆమె తన కొడుకు కోసం వెతుకుతుండ గా ఉదయం 7:00 గంటలకు ఇంటి సమీపంలో గల తుమ్మ చెట్టుకు రబ్బర్ తాడు తో ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు తన భార్య పద్మ కాపురానికి రావడం లేదు అని జీవితం పై విరక్తి చెంది మనస్థాపానికి గురై ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు అని మృతుడి తల్లి మానుపాటి లచ్చవ్వ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.

## సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క గడప చేర్చాలి

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి




మంగపేట జనవరి18 (ప్రజా కలం ప్రతినిధి)

మంగపేట మండల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర మంత్రి దణసరి అనసూయ సీతక్కఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ పటేల్ సూచనల మేరకు మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మల్లూరు గ్రామం నుండి కమలాపురం వరకు గ్రామలలోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలనీ ఒక్కో ఎంపీటీసీ టీసీ పరిధిలోని ఒక్కో క్లస్టర్ల వారిగా ఒక్కో క్లస్టర్ కు ఐదు నుండి ఏడు మంది వరకు ఇంచార్జిలను నియమించడం జరిగింది ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు పథకాలను ముందుకు తీసుకువెళ్లాలి ప్రజా ప్రభుత్వం మహిళలకు రాష్ట్ర నలుమూలల ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించారు, 500 వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఒక్కో ఇంటికి 200 యూనిట్ల గృహ జ్యోతి పథకం, చదువుకునే యువత కు విద్య వికాసం పథకం అదేవిధంగా గత ప్రభుత్వం పదేండ్ల కాలం లో ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేదు మన ప్రజాప్రభుత్వం లో అర్హులు అయినా ప్రతి ఒక్క కుటుంబంకు రేషన్ కార్డు ను మంజూరు చేస్తూ ఫిబ్రవరి నుండి ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయనున్నాం అదేవిధంగా సన్న వడ్ల కు 500 రూపాయలు బోనస్ ను అందిస్తున్నాం ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను పల్లెల్లోకి ప్రతి ఊరు, వాడ వాడ గడప గడప కు తీసుకెళ్లి ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలి జనవరి 28 నుండి నాలుగు పథకాలు రాబోతున్నాయి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ మహిళ భరోసా 2000 రూపాయలు రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు అర్హులైన వారికీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతుంది అదే విధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతి ఒక్కరు నడుం బిగించి ఒక్క స్థానం కూడా ఇతర పార్టీలకు ఇవ్వకుండా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగిరేయ్యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లేపల్లి శివప్రసాద్ పూజారి సురేందర్ బాబు అయ్యోరి యాణయ్య సిద్ధంశెట్టి వైకుంఠం పచ్చా శేషగిరిరావు ముత్తినేని ఆదినారాయణ కారుపోతుల నర్సయ్య పగిడిపెల్లి వెంకటేశ్వర్లు మురుకుట్ల నరేందర్ చాద మల్లయ్య బొల్లికొండ యాదగిరి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ సేవలు చిరస్మరణీయం

### -అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూమ్ రవిందర్



పెద్దపల్లి,జనవరి 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ కొత్త కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీకి అంతర్గాం తాసిల్దార్,తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తూమ్ రవీందర్ పటేల్ గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్బంగా ట్రస్ట్ చైర్మన్ అంగోతు రవి నాయక్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో సేవా ట్రస్ట్ ద్వారా మండలంలోని నిరుపేద కుటుంబంలోని మహిళల పెళ్లిలకు పుస్తెల మట్టెలు,చనిపోయిన వ్యక్తి కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందిస్తున్నట్లు పేర్కోన్నారు.గత కొద్ది సంవత్సరాల నుండి యువకులను చెడు అలవాట్లకు లోని కాకుండా క్రీడ పోటీలు నిర్వహిస్తూ,పాఠశాలలోని విద్యార్థులకు క్రీడలకు సంబంధించి షూస్,టీషర్ట్స్,క్రీడా సామాగ్రి కూడా అందిస్తున్నట్లు తెలిపారు.అలాగే రాబోయే కాలంలో సేవా ట్రస్టు ద్వారా మరెన్నో నూతన కార్యకలాపాలను చేపట్టబోతున్నామని తెలిపారు.దానికి మండలంలోని యువకులు,ప్రభుత్వ అధికారులు,మద్దతు తెలుపుతూ సేవ ట్రస్ట్ కు ప్రతి ఒక్కరు కూడా అందుబాటులో ఉంటూ వారి సేవలను అందించాలని కోరారు.సేవా ట్రస్ట్ లోని కమిటీ సభ్యులు ట్రస్టు సేవా కార్యక్రమాలకు ఎంతో సహాయ,సహకారాలు అందిస్తున్నారని వారికి చైర్మన్ అంగోత్ రవి నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం అంతర్గాం తాసిల్దార్,తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ ఇంత మంచి ఆలోచనతో ట్రస్ట్ పెట్టి ఎంతోమంది యువకులకు, పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి ట్రస్ట్ సభ్యులను అభినందించారు.ట్రస్ట్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తనవంతుగా సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామన్నారు.అనంతరం ట్రస్ట్ సభ్యులు గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన తూము రవీందర్ పటేల్ ని శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సాయి కిరణ్,ప్రధాన కార్యదర్శి ఎనగందుల శ్రీకాంత్, కోశాధికారి అప్పాల శ్రీకాంత్,ఆర్గనైజర్ కోల ప్రణీత్ గౌడ్,మాడ శ్రీకాంత్ రెడ్డి,మాడ అనిల్ రెడ్డి,సాయి,మండల నాయకులు మాడ నారాయణరెడ్డి,అంగోత్ శ్రీనివాస్, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగుకు అనుకూలంగా లేని భూముల సర్వేను నిర్వహించిన వ్యవసాయ అధికారి

### - వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, కలిసి సంయుక్తంగా వివరాలు నమోదు



ఎండపల్లి, జనవరి 18 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం ముంజంపల్లి గ్రామం లో శనివారం రోజున ముంజంపల్లి, సానబండ, పాతగూడూర్, మరియు సూరారం గ్రామాల్లో రైతు భరోసా పథకం లో భాగంగా పంట సాగు కి అనుకూలంగా లేని భూముల సర్వే ను వ్యవసాయ మరియు రెవెన్యూ మరియు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ కలిసి సంయుక్తంగా నిర్వహించ డం జరిగింది. సాగు అనుకూలం లేని భూముల వివరాలు నమోదు చేసారు. ఇందులో మండల వ్యవసాయ అధికారి కమాల్ల మహేష్, ఏ ఈ ఓ లు బలిజపెల్లి సందీప్, మౌనిక, లావణ్య రెవెన్యూ మరియు పంచాయతీ రాజ్ సిబ్బంది పందిళ్ళ రాజేందర్ రెడ్డి బుచ్చి లింగయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి18 (ప్రజా కలం) రేషన్ కార్డుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల సర్వేను మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో గల ఆరపేట 5 వ వార్డులో శనివారం నాడు అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీ ఎన్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ టి మోహన్, ఎమ్మార్వో ఆర్ శ్రీనివాస్, మేనేజర్ వెంకటలక్ష్మి, ఆర్ ఐ అక్షయ్, మెప్మా టిఎంసి సోమిడి శివ, ముజీబ్, వార్డు ఆఫీసర్ అనిల్ సతీష్ పాల్గొన్నారు.

## మెట్ పల్లి డివిజన్ లో నేడు పవర్ కట్

### - మెట్ పల్లి డి ఈ గంగారం

మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి జనవరి 18 (ప్రజా కలం) కోరుట్ల : దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా, ట్రాన్స్కో పెంబట్ల – కోనాపూర్ 220/132కెవి సబ్ స్టేషన్ లో చేపడుతున్న లైన్–ఇన్, లైన్–ఔట్ టవర్ల నిర్మాణ పనుల ముగింపులో బాగంగా మెట్ పల్లి డివిజన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మెట్ పల్లి డీఈ గంగారాం తెలిపారు. ఈ సందర్భంగా 132/33కెవి సబ్ స్టేషన్ గోదూరు, కోరుట్ల,



కథలాపూర్ పరిధిలో ఉన్న ఏడు గ్రామీణ మండలాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సింగిల్ ఫేజ్ సరఫరా మాత్రమే కొనసాగించ బడును. రెండు మున్సిపాలిటీ లలో యధావిధంగా త్రీ ఫేజ్ విద్యుత్ ఉంటుందని తెలిపారు.రైతులు వరినాట్ల కొరకు శనివారం రాత్రి త్రీ ఫేజ్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతున్నామని, నీరు పొలాల్లో సమృద్ధిగా ఉంచుకోవాల్సిందిగా ముందస్తు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని సూచించారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29 వ వర్ధంతి

### - ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన సముద్రాల రమేష్ గుప్తా

ఎండపల్లి, జనవరి 18 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం అంబారి పేట గ్రామం లో అంబారిపేట బస్టాండ్ వద్ద నందమూరి తారక రామారావు గారి 29 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నిరు పేద కుటుంబాల రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు సముద్రాల రమేష్ గుప్తా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలల కాలం లోనే అధికారంలోకి వచ్చి నిరుపేదలకు కూడు, గూడు, గుడ్డ, ఏర్పాటు చేశారని అలాగే పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండలాలు ఏర్పాటు చేసిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు కే దక్కిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాకలం
ఆదివారం, జనవరి 19, 2025

# అమెరికాను వణికిస్తున్న చలిగాలలు, కార్చిచ్చు

అమెరికాలోని లాస్ ఎంజెల్స్ లో చెలరేగిన కార్చిచ్చు క్రమంగా తీవ్రమవుతుండా...అక్కడి అత్యయిక పరిస్థితి ప్రకటించాల్సి వచ్చింది. ఇప్పటికే.. వేల ఎకరాలకు అలుముకున్న మంటలు రానురాను మరింత బలంగా మారి.. దట్టమైన అటవినీ కాల్చేస్తున్నాయి. ఇప్పటి వరకు అగ్ని కీలల కారణంగా.. లాస్ ఎంజెల్స్, కాలిఫోర్నియా నగరాల్లో ఏకంగా 10 మంది చనిపోగా, 1 లక్షా 30 వేల మందిని బలవంతంగా అక్కడి నుంచి తరలించాల్సి వచ్చింది. ఈ అగ్నిప్రమాదంలో.. బాలివుడ్ కి చెందిన ఎంతో మంది నటీనటుల ఇళ్లు దగ్ధమవుతున్నాయి. వాటిలో.. పారిస్ హిల్టన్, ఆడమ్ బ్రోడే, బిల్లే క్రిస్టల్ సహా మిగతా వారి ఇళ్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఇప్పటికే.. హాలివుడ్ స్టూడియోస్ ఉన్న కొండ అగ్నిప్రమాదంలో చిక్కుకోగా.. ఆస్కార్ అవార్డుల ప్రకటనను అగ్నిప్రమాద తీవ్రత దృష్ట్యా రెండు రోజుల పాటు వాయిదా వేశారు.అమెరికాలోని విస్తారమైన అడవుల్లో నిత్యం అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. కానీ.. ప్రస్తుతం అక్కడ చలి కాలం నడుస్తుంది. ఓ వైపు అతి శీతల గాలులు అమెరికాను గడగడ వణిస్తున్నాయి. ఈ తరుణంలో.. అగ్ని ప్రమాదం జరగడానికి కారణాలేంటా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా.. అమెరికా చరిత్రలోనే పూర్తి చలికాలంలో ఇలాంటి అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడం.. వింతగా ఉంది అంటున్నారు అక్కడి ప్రజలు. అయితే.. దట్టమైన అడవిలో నుంచి వేసిన పవర్ కేబుళ్లు ఈ ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. కానీ.. ఆ విషయాన్ని పూర్తిగా నిర్ధరించేందుకు వీలు లేదంటున్నారు. స్పష్టమైన కారణాలు తెలియాలంటే.. ఇంకా సమయం పడుతుందని అంటున్నారు. 2022, 2023లోని శీతాకాలాల్లో లాస్ ఏంజిల్స్ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో పూర్తిగా తడి వాతావరణం ఉంది. కానీ.. ఈ శీతాకాలంలో దక్షిణ కాలిఫోర్నియాలో అనూహ్యంగా పొడి వాతావరణం ఏర్పడింది. దాంతో భారీగా వృక్ష సంపద అంతా ఎండిపోయింది. ప్రస్తుతం.. అగ్ని ప్రమాదం వేగంగా వ్యాప్తి చెందుతున్న మార్గం.. ఇలా పొడిగా మారిన మార్గమే.నాసా ప్రకారం అక్టోబర్ నుంచి దక్షిణ కాలిఫోర్నియాలో చాలా తక్కువ వర్షపాతం నమోదైనట్లు తెలుస్తోంది. దాంతో ఈ ప్రాంతంలో రికార్డు స్థాయిలో శీతాకాలమైనా పొడి వాతావరణం ఏర్పడినట్లు వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. లాస్ ఏంజిల్స్ విమానాశ్రయంలో అక్టోబర్ 1 నుంచి 0.03 అంగుళాల (0.08 సెంటీమీటర్లు) వర్షపాతం మాత్రమే నమోదైంది. దీంతో.. భూమి తడి వాతావరణాన్ని కోల్పోయిందని, అడవులు సైతం బాగా పొడిగా మారిపోయాయని అంటున్నారు.లాస్ ఏంజెలెస్ లోని ఈశాన్య ప్రాంతంలోని పర్వతాల దగ్గర తొలుత ఈ మంటలు మొదలు కాగా.. క్రమంగా బలమైన గాలులతో మిగతా ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయని అంటున్నారు. దాంతో పాటూ పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతంలో మరో అగ్గి రాజుకుంది. ఇది తీరం వెంట ఉన్న సెలబ్రిటీల నివాస ప్రాంతం మొత్తాన్ని కమ్మేసింది. ఇప్పటివరకు రెండువేల ఇళ్ళు అగ్నికి ఆహుతి కాగా.. దాదాపు రూ. 5 లక్షల కోట్లు నష్టం వాటిల్లిందని ఓ అంచనా.ఈ సీజన్‌లో కాలిఫోర్నియాలో శాంటా అనా గాలులు సాధారణంగా ఉంటాయి. కానీ ఈ సంవత్సరం అవి అసాధారణంగా చాలా బలంగా ఉన్నాయంటున్నారు వాతావరణ శాస్త్రవేత్తలు. ఈ కారణంగానే.. పొడి వాతావరణంలో రాజుకున్న కార్చిచ్చు.. బలమైన గాలులు తోడవడంతో మరింత పెద్దవిగా మారిపోయి, వేగంగా కొత్త ప్రాంతాలకు విస్తరిస్తున్నాయని అంటున్నారు. అక్టోబర్–జనవరి మధ్య గ్రేట్ బేసిన్ ఎడారులలో అధిక పీడనం ఏర్పడుతుంది. ఈ అధిక పీడనం సవ్యదిశలో తిరుగుతూ.. గాలిని పడమర వైపునకు, తీరం వైపునకు తీసుకొస్తుంది. ఈ గాలులు.. సియెర్రా నెవాడా, శాంటా అనా పర్వతాల మీదుగా వీస్తుందంటున్న శాస్త్రవేత్తలు.. అక్కడే ఇవి తేమను కోల్పోయి, వేడెక్కుతాయని అంటున్నారు. పైగా.. పర్వతాల మధ్య నుంచి ప్రవహించడంతో చాలా వేగంగా వీస్తాయని అంటున్నారు. ఇప్పుడు ఈ గాలుల వల్లే.. దక్షిణ కాలిఫోర్నియా మీదుగా వీచే సమయానికి.. గాలి వేగంగా, పొడిగా, వెచ్చగా ఉంటుందని చెబుతున్నారు. అందుకే.. ఈ గాలులు అగ్ని కీలల్ని మరింత ఉద్ధృతంగా వీచేలా చేస్తున్నాయని అంటున్నారు.ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇవి మనిషిపై నేరుగా, పరోక్షంగా అనేక ప్రభావాల్ని కలిగిస్తున్నాయి. కాలిఫోర్నియాలో కొన్నేళ్లుగా.. అడవుల్లో మంటలు భారీగా చోటుచేసుకుంటున్నాయి. ప్రతీసారి.. వేల ఎకరాల్లోని వృక్ష సంపద అగ్నికి ఆహుతి అవుతోంది. నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్ జర్నల్ –2021 ప్రకారం.. గత రెండు దశాబ్దాల్లో సగటు అగ్ని ప్రమాదాల నిష్పత్తి పెరిగింది అంటున్నారు. వీటన్నింటికీ.. కారణం అంతర్జాతీయంగా పెరిగిన ఉష్ణోగ్రతలే అంటున్నారుఓవైపు అగ్ని కీలలు.. అమెరికాలోని సగం ప్రాంతాన్ని చుట్టుముట్టి ఇబ్బంది పెడుతుంటే.. మరోవైపు భారీగా కురుస్తున్న మంచుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాల్లో –18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళనకరంగా మారింది. అమెరికా అధికారుల లెక్కల ప్రకారం.. అమెరికాలోని సుమారు 30 రాష్ట్రాలు మంచు తుఫానులో కూరుకుపోయినట్లు తెలుస్తోంది.ఆయా ప్రాంతాల్లోని ప్రజలు.. ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. దట్టంగా కురుస్తున్న మంచు కారణంగా? 6 కోట్ల మంది అమెరికన్లపై తీవ్ర ప్రభావం పడిందని అంటున్నారు. ప్రస్తుతానికి..యూఎస్ లోని ఏడు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు అక్కడి అధికారులు.ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వీస్తున్న చల్లటి గాలి.. సెంట్రల్ అమెరికాను తీవ్రంగా వణికిస్తోంది. ఈ రాష్ట్రాల్లో అత్యల్పంగా 0 నుంచి 15 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు అమెరికా వాతావరణ శాఖ వెల్లడిస్తోంది. ఈ మొత్తంలో.. అమెరికాలోని చాలా ప్రాంతాలు స్తంభించిపోగా.. ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆఫీసులు మూతపడ్డాయి. విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు చెబుతున్నారు.

## దాతల సహకారంతో విద్యార్థులకు అల్పాహారం

గొల్లపెల్లి జనవరి 18 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని మల్లన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉ



న్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు విద్యార్థులకు దాతల సహకారంతో శనివారం నుండి విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జమున ప్రారంభించారు. అల్పాహార దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి కర్ణాకర్ సుధాకర్ రాజేశం హరికృష్ణ సత్య రవీందర్ బాలచంద్రుడు కుమారస్వామి చంద్రశేఖర్ శరత్ చందర్ విజయ స్రవంతి నందయ్య రాజనర్సయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ హయాంలోనే అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధి

### -టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి
### -జిల్లా అభిమాన సంఘం నాయకుడు బొడ్డుపల్లి శ్రీనివాస్



పెద్దపల్లి,జనవరి18:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా సర్వజనుల అభివృద్ధికి కృషి చేసిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ కు దక్కిందని టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి,ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా నాయకుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ అన్నారు.శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయం చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో వారు ఎన్టీఅర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళీ అర్పించారు.ఈ సందర్భంగా టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా మహిళలు 33 శాతం రిజర్వేషన్లు,బీసిలకు రిజర్వేషన్లు,నిరుపేదలకు రూపాయికి కిలో బియ్యం,జనతా వస్త్రాలు,ఇళ్ళు, మహిళలకు ఆస్తిలో హక్కు వంటి విప్లవాత్మకమైన పథకాలను అమలు పరిచి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని రెట్టింపు చేశారని గుర్తు చేశారు. అనంతరం ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అటు నటన రంగంలో అత్యున్నత స్థాయిని అందుకొని నేటి తరానికి చెందిన యువ కథానాయకులకు స్ఫూర్తిగా నిలిచిన ఎన్టీఆర్ చూపించిన మార్గం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ఆయన మరణించి 29యేళ్ళు గడుస్తున్నా నేటికి ఆయన ఆలోచన విధానాలు కొనసాగడం గొప్ప విషయమని కీర్తించారు.రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం నెలకొన్న సమయంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి రికార్డు నెలకొల్పిన ఘనత ఎన్టీఆర్ కు దక్కిందన్నారు.ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారతరత్న అవార్డును ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొప్పుల మురళి,పుల్లూరి మధు,ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్,రంగాపురం మాజీ సర్పంచ్ కలవన మహేందర్,భీమోజు సురేందర్, బొడ్డుపల్లి అశోక్,తాళ్ల కళ్యాణ్,జాపతి సత్యం,ఎన్టీఆర్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# గోపులపూర్ లో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్ఐ శ్రీధర్ రెడ్డి



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి జనవరి 18:

రోడ్డు భద్రతా మాసం సందర్భంగా శనివారం రోజున బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి గోపులాపూర్ గ్రామం లో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించరు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రూల్స్ పాటించాలని కచ్చితంగా తలకు హెల్మెట్ వాడాలని తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తీసుకోవలసిన జాగ్రత్త లను తెలియజేసారు. అనంతరం గ్రామం లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నందు సిసి కెమెరాలు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి దేవాలయంలో,చర్చిలో, మసీదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల వలన ఏదైనా సంఘటన లు జరిగినప్పుడు దుండగులను త్వరగా గుర్తించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బలుమూరి రామారావు,పంచాయతీ కార్యదర్శి అమీర్,కమిటీ సభ్యులు శంకరయ్య, మదన్, సనత్ లతోపాటు గ్రామస్తులు మరియు హెడ్ కానిస్టేబుల్ పులి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల ద్వారా పథకాలకు తుది అర్హుల జాబితా ఎంపిక

### - పాలకుర్తి మండలం జిడి నగర్ లో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,జనవరి 17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

సభల ఆమోదం తోనే ప్రభుత్వం చేపట్టబోయే 4 కార్యక్రమాలకు తుది అర్హుల జాబితాను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలం జీడి నగర్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డ్,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరగా పూర్తి చేసి గ్రామ సభలలో రైతు భరోసా,రేషన్ కార్డు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామసభల ఆమోదం తోనే తుది అర్హుల జాబితా రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.2023–24 సంవత్సరంలో ఉపాధి హామీ కింద 20 రోజులు పని



చేసి ఎటువంటి భూమి లేని రైతు కూలీల కుటుంబాలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జ్యోతి,ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో 3కె రన్

### - మంగపేట ఎస్ఐ టివిఅర్ సూరి




మంగపేట జనవరి 18 (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలో యువతి యువకులకు రోడ్డు భద్రత మద్యం చెవించి వాహనం నడపరాదు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి కారు నడిపేవారు సిటు బెల్ట్ ధరించాలి అధిక స్పిడు పోకూడదు అనే నియమాల మీద అవగాహన కొరకు రోడ్డు భద్రత మాసంతోత్సవంలో భాగంగా జనవరి 21న మంగళవారం ములుగు జిల్లా ఎస్ పి శబరిష్ పర్యవేక్షణలో ములుగు జిల్లా లో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు పాల్గొనవచ్చు ములుగు 3 కె రన్ లో మండలం నుంచి పాల్గొనేవారు మండల పోలీస్ స్టేషన్ లో ఆధార్ కార్డు ఇచ్చి నమోదు చేసుకోని సాధన ఉన్నత పాఠశాల పాత లారీ ఆఫీస్ వద్దా ఉదయం 6 గంటలకు ములుగు లో హాజరు కాగలరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై 3కె రన్ మొదటి విజేతకు ఏడువేలు రెండవ విజేతకు ఐదువెలు మూడవ విజేతకు ముడు వేల రూపాయలు బహుమతులు అందజేయనున్నారు ఈ అవకాశాన్ని మండలంలో ఉన్నా యువతీ యువకులు సద్వినియోగం చేసుకోగలరని ఎస్ ఐ టివిఅర్ సూరి తెలిపారు.

# మాదిగల ఓట్లతోనే ఆ ముగ్గురికి పదవులు

### - ఉద్యమాన్ని అణచాలని చూస్తున్న మాలలు ఒంటరవుతారు
### - 21న పెద్దపల్లి లో మాదిగ సన్నాహక సమావేశం
### - పెద్దపల్లి కి రానున్న మంద కృష్ణ మాదిగ
### - మాదిగ నేతలు పల్లె సదానందం,మల్లారపు అరుణ్




పెద్దపల్లి,జనవరి 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మాదిగ ఉపకులాల వర్గీకరణకోసం 30యేళ్ళుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదిగపై చేసిన వ్యాఖ్యలను సుమోటాగా తీసుకొని మాల నాయకులపై కేసులు నమోదు చేయాలని వివిధ పార్టీలకు చెందిన మాదిగ నేతలు మామిడిపల్లి బాపయ్య,పల్లె సదానందం,మలారపు అరుణ్ డిమాండ్ చేశారు.శనివారం ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగ ఉపకులాల వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్ల అమలు అధికారాలను ఆయా రాష్ట్రాలకు సుప్రీం కోర్టు అప్పగించిందని, అయినప్పటికీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆ దిశలో అడుగులు వేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. మాదిగలు ఓట్లు వేయకపోతే తండ్రి,కొడుకు,బాబాయి గెలిచేవాడా అని ప్రశ్నించారు.మంద కృష్ణమాదిగ చేస్తున్న న్యాయపోరాటాని రాష్ట్రంలోని అన్ని బీసీ,ఇతర సంఘాలు మద్దతుగా నిలిచాయని,వర్గీకరణను అడ్డుకుంటే మాలలు ఒంటరివారవుతారని, సమాజం నుండి వెలివేయబడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మంద కృష్ణమాదిగ ప్రాణాలకు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి కాపాడుకుంటామని స్పష్టం చేశారు.ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు..వెయ్యి గొంతుకల మహాసభకు సమాయత్తం చేయడానికి జనవరి 21న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల మాదిగ నేతలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి మంద కృష్ణ మాదిగ రానున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల మాదిగ నేతలు,ప్రతి గ్రామ,మండల డప్పు కళాకారులు, మాదిగ ప్రజలు,మేధావులు,ఉద్యోగులు,మహిళలు, విద్యార్థులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు వడకాపురం ఆనంద్,కుక్క వంశీ,కట్కూరి సందీప్,బండ కరుణాకర్,చిలుముల కుమార్,సిందే శివసాయి,బొంకురి సాగర్,చిప్పకుర్తి సతీష్,కీసరి రాజేష్,తదితులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ టి అర్ వర్ధంతి వేడుకలు



మంగపేట జనవరి 18 (ప్రజా కలం ప్రతినిధి) మండలంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి టి డి పి వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్రుల ఆరాధ్యదైవం చలన చిత్రాన్ని ఏలిన నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి మంగపేట మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎల్ వి జి నాయుడు మాట్లాడుతూ 9 నెలలలో పార్టీని అధికారంలోకి తెచ్చిన మహా నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిరుపేదలకు జనత వస్త్రాలు రెండు రూపాయలకు కిలో బియ్యం పేద కుటుంబాలకు ఇండ్లు బడుగు బలహీన వర్గాలకు 33శాతం రిజర్వేషన్ మద్యపాన నిషేధం ప్రతి తెలుగోడికి రాజకీయం నేర్పి ప్రపంచ దేశాలకు తెలుగోడి సత్తా శాటి సూపించినా ఆంధ్రుల అందగాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జాగర్లపూడి నాగేశ్వరావు రావు కారుపోతుల యాకాభ్రం ఎస్ కే అఫ్జల్ పాషా మండవ రామకృష్ణ టి డి పి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేగవంతంగా బస్టాండ్ నిర్మాణ పనులు చేయండి

### - ములుగు కలెక్టర్ దివాకరా టి ఎస్

మంగపేట జనవరి18 (ప్రజా కలం ప్రతినిధి) మండలంలో మండల పరిషత్ కార్యాలయం పక్కన కొత్తగా నిర్మిస్తున్న బస్టాండ్ ను ములుగు కలెక్టర్ దివాకరా టి ఎస్ క్షేత్ర స్థాయిలో పనులను పరిశీలించినారు వారు మాట్లాడుతూ జిల్లా లో చివరి మండలం అయిన మంగపేట లో బస్టాండ్ నిర్మాణ పనులు వేగవంతంగా నాణ్యతగా నిర్మించాలని చెరువు మత్తడి పడి నీరు బస్టాండ్ ఆవరణలోకి రాకుండా చర్యలు తిసుకోవాలని కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు వీరి వెంట స్థానిక తహసీల్దార్ తోట రవీందర్ మండల డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్ రావు అర్ ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రేషన్ కార్డు సర్వేలను పరిశీలించిన తహసిల్దార్



ఇబ్రహీంపట్నం జనవరి 18 (ప్రజా కలం ప్రతినిధి )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టపతంగా చేపట్టిన రేషన్ కార్డు సర్వేను మండల పరిధిలో గ్రామాల్లో జరుగుతున్న రేషన్ కార్డుల. సర్వేలను ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ శనివారం పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ. కోమటి కొండాపూర్. ఎద్దండి గ్రామాల్లో జరుగుతున్న సర్వేలను పరిశీలించి పలు సూచనలను పరిశీలించారు. ఆయన వెంట అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు తపస్ మద్దతు

### -భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రకటన



పెద్దపల్లి,జనవరి18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తెలంగాణాలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం-తపస్ ప్రకటించింది. ఈ మేరకు శనివారం భాగ్యనగరంలోని హయత్ నగరులో రాష్ట్ర కమిటీ,జిల్లా అధ్యక్ష,కార్యదర్శుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తపస్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్,మెదక్,ఆదిలాబాద్ నియోజవర్గ ఉపాధ్యాయ,పట్టభద్రుల అభ్యర్థులు మల్క కొమురయ్య, అంజిరెడ్డికి,ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డి గెలుపు కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలపై చట్టసభల్లో బలంగా మాట్లాడగలిగే సత్తా కేవలం బీజేపీ అభ్యర్థులకే ఉందన్నారు. తమకు మద్దతు ప్రకటించిన తపస్ నాయకులకు ముగ్గురు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఏబీఆర్ఎస్ఎం ప్రతినిధులు లక్ష్మణ్,విష్ణువర్ధన్ రెడ్డి,వెంకట్రావు, రాష్ట్ర పదాధికారులు నరేందర్ రావు,పాపిరెడ్డి,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు బండి రమేష్,తెల్కలపల్లి పెంటయ్య, రామకృష్ణరెడ్డి,దితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి బస్ స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి

### - కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయింపు

### - ఎమ్మెల్యే విజయరమణ రావు కృషి పట్ల పెద్దపల్లి ప్రజల హర్షం



పెద్దపల్లి,జనవరి 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

హైదరాబాద్ బస్ భవన్ లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. కొత్త డిపోలు,బస్ స్టేషన్ లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ. 11.70 కోట్లు కేటాయిస్తూ జీవో నంబర్ 915 ద్వారా రాష్ట్ర ఆర్టీసీ బోర్డు అనుమతులు జారీ చేసింది. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు,బస్ స్టేషన్లను త్వరతిగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పెద్దపల్లి ప్రాంత చిరకాల స్వప్నం అయిన బస్సు డిపో పట్టుబట్టి మంజూరు చేపించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కృషి పట్ల పెద్దపల్లి ప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు. పెద్దపల్లి నూతన బస్సు డిపోకు రూ. 11.70 కోట్లను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,బస్సు డిపో మంజూరుకు సహాయ సహకారాలు అందించిన జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్మారం మండల విద్యాధికారి గా బాధ్యతలు స్వీకరించిన పోతు ప్రభాకర్



ఎండపల్లి, ధర్మారం జనవరి 18 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన పోతు ప్రభాకర్ ను మండల ప్రధానోపా ధ్యాయులు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ పోతు ప్రభాకర్ మాట్లాడుతూ మండలం లో పాఠశాలల అభివృద్ధికి మరియు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడాని కి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని పిల్లల బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని ఉపాధ్యాయుల బాధ్యత ఎంఈఓ గా నేను తీసుకుంటానని ఉపాధ్యా యులకు భరోసానిచ్చారు దీనికై ఉపాధ్యాయులందరూ తనకు సహకరించి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వివిధపాఠశాలల ప్రధానోపా ధ్యాయులు జాడి శ్రీనివాస్ ఎస్. మల్లారెడ్డి నూతి మల్లయ్య వేల్పుల రాజ్ కుమార్ జి. నాగరాజు జనగామ రాజేష్ వి. రాజేందర్రెడ్డి కోట శశిధర్ కాటం మదునయ్య శ్రీనివాసరెడ్డి జి. సంజీవ్ తదితర ప్రధానోపా ధ్యాయులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమాన




రుద్రంగి, జనవరి 17, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు వేములవాడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోతిర్మయి జరిమానా విధించినట్లు స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో 13 మందికి రూ.15 వందలు, ముగ్గురికి రూ. 2 వేల చొప్పున మొత్తం రూ. 25 వేల 5 వందలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఎవరైన మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్టీఆర్ దే

### - అణగారిన వర్గాలు కళ్లు తెరిచి మహనీయుల గురించి చర్చించాలి

### - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




పెద్దపల్లి,జనవరి 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఆనాడు పటేల్ పట్వారీ దొర బాంచెన్ అనే పరిస్థితుల నుంచి బీసీలకు ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు దేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో మంది మహనీయులు త్యాగాలు చేశారని, అలాంటి మహనీయుల విగ్రహాల వెనుక దాగి ఉన్న చరిత్రను తెలియజేయాలనే ఆలోచనతో మంథనిలో విగ్రహాలు ఆవిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు. అయితే ఆనాడు బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలు నేలవంక కింద చూసి నడిచే వారని కనీసం పెద్దవాళ్లను తల ఎత్తి చూసేవారు కాదన్నారు. అలాంటి పరిస్థితులను మార్చిన చరిత్ర ఎన్టీఆర్ దేనని అన్నారు. ఈనాడు బీసీలు రాజకీయంగా ఇంత ఎత్తు ఎదిగారంటే అందుకు ఎన్టీ రామారావు కారణమన్నారు. ఎన్టీఆర్ రాకముందు కాంగ్స్ పార్టీ తమ చెక్కు చేతల్లో ఉండే వాళ్లను మాత్రమే రాజకీయంగా వాడుకునే వారని, ఎస్సీల్లో రిజర్వేషన్లు ఉన్నా స్వతంత్ర ఆలోచన శక్తి ఉండేది కాదన్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ ఎస్సీలను ముందుకు తీసుకువచ్చి రాజకీయ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే మనం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. బీసీలు, ఎస్సీలు,ఎస్టీ మైనార్టీలు ఇప్పటికైనా కళ్లు తెరిచి మహనీయుల గురించి చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,ఎన్టీఆర్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## 52వ సారి రక్త కణాలను అందించి ఆదుకున్న గాలిపెల్లి కుమార్

### - రక్తదానం ఒక ప్రాణాన్నే కాదు కుటుంబాన్ని రక్షిస్తుంది- రక్తదానం చేయండి.ప్రాణదాతలుగా నిలవండి.సమాజ సేవకులు రక్తదాత గాలిపెల్లి కుమార్ పిలుపు




పెద్దపల్లి,జనవరి18:(ప్రజాకలం ప్రతినిధి)ప్రమాదకర పరిస్థితుల్లో అత్యంత అరుదైన గ్రూప్ ఏ ప్లస్ రక్తాన్ని గత15 ఏళ్లుగా దానం చేస్తున్నానని,ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడడంతో పాటు నేటి వరకు 52 సార్లు రక్తదానం చేయడం జరిగిందని రక్తదాత గాలిపెల్లి కుమార్ తెలిపారు. డెంగ్యూ తో బాధపడుతున్న రోగికి సరైన సమయంలో రక్త కణాలను అందించి గాలిపెల్లి కుమార్ మరొకసారి సామాజిక సంపన్న సేవకుడని నిరూపించుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే ధర్మపురి,నక్కలపేట గ్రామానికి చెందిన గంగరాజాం డెంగ్యూ జ్వరంతో గత కొద్దిరోజులుగా కరీంనగర్ లోని స్థానిక ప్రతిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. పేసెంట్ రక్త కణాలు ఒక్కసారిగా పదివేలకు తగ్గడం జరిగింది. అప్పటికప్పుడు ఏమి చేయాలో తూచని పరిస్థితిలో హైదరాబాద్ చెందిన సామాజిక కార్యకర్త నవీన్ విషయాన్ని గాలిపెల్లి కుమార్ కి ఫోన్ చేసి ఫోన్ లో పరిస్థితిని వివరించగా సానుకూల హృదయంతో సామాజిక దృక్పథంతో గాలిపెల్లి కుమార్ మైత్రి బ్లడ్ బ్యాంక్ కి విచ్చేసి తన 52 వ సారి రక్త కణాలను అందించి పేసెంట్ ప్రాణాలను కాపాడాడు. ఈ విషయమై కుటుంబ సభ్యులు డాక్టర్లు గాలిపెలి కుమార్ ని అభినందించారు. ఈ సందర్భంగా గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ ఎదుటి మనిషికి సహకరించాలనే ఆలోచన విధానం ఎంతో గొప్పదని,అందరూ కూడా ఎవరిని కించపరచకుండా ఒకరికొకరు సహాయపడుతూ జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలనే కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని రక్షించినవారమవుతామని,అందుకే ఎలాంటి భయాలు లేకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని గాలిపెల్లి కుమార్ పిలుపునిచ్చారు.

## నేరాలకు పాల్పడితే దొరికిపోతామని భయం నిందితుల్లో ఉంటుంది..

### - నేరాల నియంత్రణలో సాంకేతిక అవసరాన్ని ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలి

### - పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్



గోదావరిఖని, జనవరి 18: (ప్రజా కలం ప్రతినిధి)

దొంగతనాల నియంత్రణ కొరకు సాంకేతిక అవసరాలను ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలని అలారం లాక్ పై ప్రజలకు అవగాహన కల్పించి నేరాల నియంత్రణ కోసం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో శనివారం రామగుండం పోలీస్ కమీషనర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఇంటి దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి అలారం లాక్స్ వినియోగించుకోవడం ద్వారా చోరీలను అదుపుచేయవచ్చని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విరివిగా అందుబాటులో ఉంది. చిన్న చిన్న వస్తువుల నుంచి పెద్ద వాటివరకు ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ డివైస్ పైనే ఆధారపడి ఉంటున్నామని, అనునిత్యం మన జీవన విధానంలో టెక్నాలజీ ఒక భాగంగా ఉందని. సైరన్ అలారాలు మీ ఇంటిలోనికి ఎవరైనా దొంగతనానికి ప్రయత్నించినట్లయితే వారి ప్రయత్నంను ఆపే ఒక సమర్థవంతమైన నిరోధకం అలారం లాక్ అని అన్నారు. అట్టి అలారం శబ్దం రావడం వలన చుట్టూ ప్రక్కల వారిని కూడా అలర్ట్ చేస్తుందనీ చెప్పారు. తద్వారా దొంగతనం చేయడానికి వచ్చిన వ్యక్తి భయపడి తన ప్రయత్నం విరమించు కుంటాడనీ తెలిపారు. నేరాల నియంత్రణలో సాంకేతికత అవసరాన్ని ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలి, ఇంటికి తాళాలు వేసి బయటకు, ఊర్లకు వెళ్లే వారంతా గృహాల కోసం అలారం లాక్, తలుపులు మరియు కిటికీలపై మాగ్నెటిక్ యాంటీ థెఫ్ట్ అలారం పరికరాల సేవలను ఉపయోగించుకోవాలనీ, తద్వారా చోరీలకు పాల్పడే నిందితుల ప్రయత్నం ను విరామించుకొనేలా ఆకస్మికంగా వాటి నుండి వచ్చే అలారం శబ్దంతో భయం కలిగేలా చేయడం జరుగుతుంది అన్నారు. డోర్ అలారాలు చాలా ప్రభావవంతమైన గృహ భద్రతా పరికరాలు, ఎవరైనా మీ ఇంటి తలుపులు తెరిస్తే లేదా తెరవడానికి ప్రయత్నించినప్పుడు అలారం సౌండ్ తో హెచ్చరిస్తాయి. మీరు మీ ఇంటిలోని అన్ని డోర్లకు (గ్యారేజ్ డోర్స్, సైడ్ మరియు బ్యాక్ డోర్స్, గ్లాస్ గార్డెన్ డోర్స్, సెల్లార్ డోర్స్, సేఫ్ డోర్స్, కార్యాలయాలు, గిడ్డంగులు, కర్మాగారాలు వంటి పారిశ్రామిక ప్రాంతాలు, నివాస గృహాలు మరియు గ్యారేజీలు, దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్లతో సహా వాణిజ్య ప్రాంగణాలు, ఏదైనా నిల్వ ఉంచే సౌకర్యాలు ఉన్న ప్రాంతం లో మొదలైనవి) డోర్, విండో అలారాలను అటాచ్ చేసుకోవచ్చు. అదేవిదంగా మీ ఇంటి చుట్టూ ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ కిటికీలపై విండో అలారాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ అలారం సెక్యూరిటీ గ్యాడ్జెట్ అలారం సిస్టమ్, బజర్, బ్యాటరి లు లభిస్తాయి. దీనిని ఎలా ఉపయోగించాలి అనేది సొంతంగా యూట్యూబ్‌లో వీడియోలు చూసి తెలుసుకోవచ్చు అన్నారు. దీని బజర్ ఏకంగా 105 నుండి 110 వరకు డీబీతో మోగుతుంది. చాలా దూరం వరకు ఈ సౌండ్ స్పష్టంగా వినిపిస్తుంది. దీంతో ఎవరైనా లాక్, డోర్, విండో తెరిచే ప్రయత్నం చేస్తే వెంటనే అక్కడి నుంచి పారిపోయే పరిస్థితి ఉంటుంది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి తదితర ఈ కామర్స్ సైట్స్‌లో ఈ యాంటీ థెఫ్ట్ అలారంలు అందుబాటులో ఉన్నాయనీ తెలిపారు. ధర విషయానికొస్తే కంపెనీ బట్టి రూ. 300 నుంచి రూ. 500లో ఈ గ్యాడ్జెట్స్ అందుబాటులో ఉన్నాయి అన్నారు. ఈ మీడియా సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ దామోదర్, పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

### - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు

### - 368 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పెద్దపల్లి,జనవరి 18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అర్హులైన వారందరికీ సీఎంఆర్ఎఫ్‌తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్ లో మండల శనివారం పెద్దపల్లి నియోజక వర్గనికి చెందిన 368 మంది లబ్దిదారులకు 1 కోటి 12 లక్షల 7 వేల 500 రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే విజయరమణా రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం,విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,తహసీల్దార్ రాజ్ కుమార్,కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్యుఐ నాయకులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు నముండ్ల శ్రీనివాస్ ను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, జనవరి 18: (ప్రజా కలం ప్రతినిధి) గోదావరిఖని ప్రాంతానికి చెందిన ప్రజాలక్ష్యం తెలుగు దినపత్రిక రిపోర్టర్ నముండ్ల శ్రీనివాస్ ను మాజీ రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బి ఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ శనివారం పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి నముండ్ల రాజమ్మ అనారోగ్యంతో జనవరి 11న పరమపదించినారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చందర్ శ్రీనివాస్ స్వగ్రామం సుల్తానాబాద్ మండలంలోని అల్లిపూర్ (రేగడి మద్దికుంట) గ్రామంలోని అతని నివాసం లో కలిసి ఓదార్చారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ శ్రీనివాస్ తల్లి రాజమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నానని అన్నారు. శ్రీనివాస్ తల్లి రాజమ్మ మరణించడం తీరని లోటు అని ఆయన అన్నారు. కాగా శ్రీనివాస్ తో పాటు అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని చందర్ వ్యక్తపరిచారు.

## ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - వైద్యులు విధి నిర్వహణ సమయంలో ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలి

### - రామగుండం జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

– గోదావరిఖని, జనవరి 18 : (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం జనరల్ ఆస్పత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామగుండం వైద్య కళాశాల పరిధిలోని ఆసుపత్రిలో రోగులతో ఆసుపత్రి సిబ్బంది ప్రవర్తించే తీరు తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలోని లేబర్ రూమ్, ఎం.ఐ.సి.యూ, నూతనంగా నిర్మించిన బ్లాక్ లోనే మెడికల్ వార్డు, ఐసియూ లను కలెక్టర్ పరిశీలించి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ మరింత మెరుగ్గా పారిశుధ్యం పనులు జరగాల్సిన అవసరం ఉందని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్యులు విధినిర్వహణ సమయంలో అందుబాటులో ఉండాలని, ఔట్ పేషెంట్ వచ్చే సమయంలో డాక్టర్ లు అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన ప్రజలకు శస్త్ర చికిత్సలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఆసుపత్రి సమీపంలో గల నర్సింగ్ కళాశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు జరుగుతున్న తరగతుల వివరాలను ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎమ్.ఓ. డాక్టర్ రాజు, డా. రేణుకా, డా. అశోక్ , నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ సుశీల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### దేశానికి వెలుగునిచ్చే మీ జీవితాలలో

## చీకటి రోజులు రానివ్వకండి..

**- రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు**



గోదావరిఖని, జనవరి 18: (ప్రజా కలం ప్రతినిధి)రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం జీడికే 1 ఇంక్లైన్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ..కార్మికులు బైకు మీద డ్యూటీకి వచ్చేటప్పుడు వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, తాగి వాహనం నడుపవద్దని ప్రాణాలు పణంగా పెట్టి బొగ్గు బావిలోకి దిగి బొగ్గును తెచ్చి కరెంటుతో ఈ దేశానికి వెలుగును తెచ్చే మీ జీవితాలలో చీకటి రోజులు రావద్దని పేర్కొన్నారు. కార్మికులందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలియజేస్తూ, కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై హరి శేఖర్, గని అధికారులు సూపర్వైజర్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కోనోకార్పస్ చెట్లు పర్యావరణానికి పెను ముప్పు..

**- సింగరేణి ఆధ్వర్యంలో చెట్లను తొలగించడం శుభపరిణామం**

**- ఆ చెట్లను తొలగిస్తేనే మానవ జీవనానికి మేలు జరగుతుంది**

**- విషపూరితమైన చెట్లను తొలగించాలని మెదటి నుండి పోరాడుతున్న ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ మద్దెల దినేష్**



గోదావరిఖని, జనవరి 18: (ప్రజా కలం ప్రతినిధి) పర్యావరణానికి, మానవజీవకోటి మనుగడకు ప్రమాదకరంగా మారిన కోనోకార్పస్ చెట్లను సమూలంగా తొలగించాలని పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారులు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు మొదటి నుండి పోరాడుతున్నారని మద్దెల దినేష్, రేణికుంట్ల నరేంద్ర, మహేష్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోనోకార్పస్ చెట్లతో ప్రయోజనం లేకపోగా వాటి వేరు వ్యవస్థతో భూగర్భజలాలు అడుగుంటుతాయని, గాలి కాలుష్యం అవుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్న నేపథ్యంలో మొక్కలపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించిందన్నారు. కోనోకార్పస్ చెట్లను వెంటనే రామగుండం కార్పొరేషన్ లో అన్ని ప్రాంతాలలో సింగరేణి, ఎన్టిపిసి యాజమాన్యాలతో పాటు, రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ లు వేర్లతో సహా తొలగించాలనీ పేర్కొన్నారు. కొనొకార్పస్ ప్రమాదకరమైన చెట్ల పై పక్షులు వాలకపోగా, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా చేసే కోనోకార్పస్ చెట్లు, మొక్కలను అన్ని డివైడర్ల మధ్య ఉన్నవి వెంటనే తొలగించాలని డిమాండ్ వారు చేశారు. నాడు ఆకర్షణ కొరకు హరితహారం పేరిట జాతీయ ప్రధాన రహదారికి ఇరుపక్కల, డివైడర్లలో కొన్నాళ్ల క్రితం కోనోకార్పస్ మొక్కలు నాటారని, ప్రస్తుతం అవి ఏపుగా పెరిగి పచ్చదనం రూపుదిద్దుకున్నప్పటికీ ప్రాణాంతకరమైనవిగా ప్రచారం జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ఆకర్షణ వెనుక అనెక అనార్ధాలు ఉన్నాయని కావున మున్సిపల్, సింగరేణి, ఎన్టీపీసీ సంస్థల అధికారులు కోనోకార్పస్ మొక్కలు పూర్తిగా తొలగించి వాటిస్థానంలో పూలు, నీడనిచ్చే మొక్కలు నాటాలని ప్రజలు తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

కొనొకార్పస్ చెట్ల ద్వార ప్రజలకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతోపాటు ఉప్పు నీటిలో పెరిగే లక్షణాలు కలిగి ఉండడంతో నీళ్లు లేకున్నా అవి పెరుగుతుంటాయని, వేర్లు బలంగా ఉండడంతో భూగర్భంలోని కేబుల్స్, పైప్‌లైన్లు, విభాగినులు దెబ్బతింటాయన్నారు. పువ్వుల నుంచి సూక్ష్మ రూపంలో విడుదల అయ్యే పుప్పొడితో ఉబ్బసం, ఆస్తమా, శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు గురైతారని అన్నారు. పశువులు వీటి ఆకులను తినలేవని, పక్షులు వాటిపై గూళ్లు ఏర్పర్చుకోలేవని వివరించారు. భూగర్భ జలాలు అడుగంటిపోనున్నాయని, వీటిని సాధ్యమైనంత వేరః రామగుండం కార్పొరేషన్లో అన్ని ప్రాంతాలలో ఉన్నవన్ని వెంటనే తొలగించాలని మొదటి నుండి ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ ద్వారా పోరాడుతున్నామని వారు పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం ఒక అడుగు ముందుకు వేసి కొనకార్పన్ చెట్లను వేర్ల క్రింద నుండి తోలిగించడం శుభపరిణామం అని సింగరేణి యాజమాన్యం ను చూసి రామగుండం నగర పాలక సంస్థ నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నానీ అయన అన్నారు. పేరుకె కార్పొరేషన్ అని ప్రజల దగ్గర పన్నులు గుంజనికే ఉంది తప్ప ప్రజలకు పనిచేయని నగర పాలక సంస్థ లో అధికారులున్నారనీ వారు పేర్కొన్నారు.

## గాయత్రి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

పెద్దపల్లి,జనవరి 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ రూల్స్ పై రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉ



ండాలని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సూచించారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ల ఆధ్వర్యంలో గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ సీఐ అనీల్ కుమార్ విద్యార్థులకు రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ అనీల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ట్రాఫిక్ నిబంధనలను పాటించి వ్యక్తిగతంగా వారి ప్రాణాలను కాపాడుకుంటూ కుటుంబానికి దేశానికి బలం చేకూర్చాలని తెలిపారు.వాహనాలు నడిపే విద్యార్థులు18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, టూవీలర్ నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వాహనాలు రిజిస్ట్రేషన్ పేపర్లు, ఇన్సూరెన్స్ పేపర్లు తప్పకుండా ఉండాలని ట్రిపుల్ రైడ్ చేయకూడదని రాంగ్ రూట్లో ప్రయాణం చేయకూడదని ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసి ప్రయాణం చేయకూడదని,ట్రాఫిక్ సిగ్నల్స్ అనుసరిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రయాణం చేయాలని సూచించారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపరాదని అతివేగంగా వాహనాలు నడపకూడదని వాహనాలు ఓవర్టేక్ చేసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని స్పీడ్ బ్రేకర్స్ జీబ్రా క్రాసింగ్ పాదాచారులను గమనిస్తూ అదే విధంగా జాగ్రత్తగా రోడ్డుపై వాహనాలు నడపాలని సూచించారు.అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ తమ తోటి మిత్రులకు,బంధువులకు సమాజంలో ప్రతి ఒక్కరికి తమ వంతు బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై సహదేవ్ సింగ్,గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,ప్రిన్సిపల్ జే.రవీందర్ అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి రవాణా చేస్తున్నా వారిపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

**- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**

వికారాబాద్ జనవరి 18(ప్రజాకలం ప్రతినిధి )

టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, SI ప్రశాంత్ వర్ధన్ మరియు టీం అధికారులు జిల్లాలో అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి రవాణా చేస్తున్నా 8 మందిని అదుపులోకి తీసుకోని మూడు ఇసుక ట్రాక్టర్లు, ఎర్రమట్టి తరలిస్తున్నా మూడు టిప్పర్ లు, ఒక జేసీబీ, ఒక కార్ మరియు 4 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని వారిపైన ఆయా పోలీస్ స్టేషన్స్ పరిధిలలో కేసులు నమోదు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. అట్టి వివరాలు...... వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధన్నారం గుట్ట నుండి ఎర్రమట్టిని తరలిస్తున్నా ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని మూడు ఎర్రమట్టి లోడ్ చేసిన టిప్పర్ వాహనాలు, ఒక జేసీబీ, ఒక కార్, 4 సెల్ ఫోన్లు వారి నుండి స్వాధీనం చేసుకొని వారిపైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ట్రాక్టర్ మరియు యాలల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ట్రాక్టర్ లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని ముగ్గురు



వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారిపైన ఆయా పోలీస్ స్టేషన్స్ పరిధిలలో కేసు నమోదు చేయించడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. జిల్లా లో PDS బియ్యం, ఇసుక, ఎర్రమట్టి, మోరం అక్రమ రావణాలు చేసిన, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇట్టి కార్యకలాపాలకు పాల్పడిన, ప్రోత్సహించిన ఎంతటి వారు అయిన ఉపేక్షించేది లేదని,జిల్లాలో ఎవరైనా చట్టవ్యతిరేఖ, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన, అక్రమంగా రావణాలు జరిపిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి ఆంజనేయులు సెల్ నెంబర్ 8712670022 ద్వారా సమాచారం అందించాలని ఎస్పీ తెలిపినారు.

## మున్సిపాల్టీ ఏర్పాటుపై ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ హర్షం

పాలేరు జనవరి 18(ప్రజా కలం న్యూస్)



పాలరు ఖమ్మం రూరల్ శనివారం మండలంలోని కొన్ని గ్రామాలను విడదీసి ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం పై జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచి పరిణామం చోటు చేసుకుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మున్సిపాలిటీ ఉండి ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే లేదన్నారు. దాన్ని గుర్తించిన మంత్రి పొంగులేటి తీసుకున్న నిర్ణయంపై మున్సిపాలిటీలోని గ్రామాల ప్రజల సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మునిసిపాలిటీ నుంచి వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి జోడెద్దుల గుర్రంలా పరిగెడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ ప్రకారం త్వరితగతిన మున్సిపాలిటీ ఏర్పాటు చేసి కార్యాలయాన్ని నిర్మించాల్సిందిగా అధికారులను కోరారు. ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎర్రుపాలెం పోలీసులు మరియు ఆర్కే ఫౌండేషన్ డాక్టర్ .రామకృష్ణ



మధిర జనవరి 18 (ప్రజా కలం న్యూస్)

మధిర ఎర్రుపాలెం మండలం లో మూడు రోజుల క్రితం ఎర్రుపాలెం గురుకుల పాఠశాల వద్ద అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మార్గమధ్యంలో మృతి చెందగా. మూడు రోజుల అనంతరం బంధువులు ఎవరు రాకపోవడంతో అట్టి మృతదేహాన్ని ఈరోజు పోస్టుమార్టం అనంతరం ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ మరియు సిబ్బంది సమక్షంలో ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్,గణేష్ ల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఎన్నో అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ అనాధల పాలిట దేవుడుగా సహాయం అందిస్తున్న ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ జ్యోతి లను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

# నాలుగు సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హుల నుండి నూతన దరఖాస్తుల స్వీకరణ**

**- అర్హులు పథకాలకు ఎంపిక కాలేదని ఎవరూ ఆందోళన పడవద్దు**

**- నూతన పథకాల అమలుపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం జనవరి 18(ప్రజా కలం న్యూస్)

గణతంత్ర దినోత్సవం నుంచి ప్రభుత్వం అమలు చేసే నూతన కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు కార్యక్రమాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలను అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. గ్రామసభల ద్వారా ఈ పథకాలకు ప్రాథమిక అర్హుల ఎంపిక జరుగుతుందని అన్నారు.

ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు కార్యక్రమాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఈ పథకాలకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే గ్రామ సభలలో లేదా ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చని, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఉన్న 1077 కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేసి కూడా తమ



దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వం అమలు చేసే పథకాలు అందుతాయో లేదో అని ప్రజలకు ఆందోళన అవసరం లేదని, ఈ పథకాలకు ఎక్కడ డెడ్ లైన్ లేదని, ప్రాథమిక జాబితాలో పేరు లేనంత మాత్రాన ఎవరు ఆందోళన చెందవద్దని, పథకాలకు అర్హత ఉన్నట్లు భావిస్తే వెంటనే దరఖాస్తును సమర్పించాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నూతన అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని, ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కేటాయించరు.. అద్దె రాదు..!

**నిరుపయోగంగా ఎస్సీ కార్పొరేషన్ దుకాణ సముదాయం..!**

**మరమ్మతుల్లో సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం..!**



వికారాబాద్ జనవరి 18(ప్రజాకలం ప్రతినిధి ):షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో సుమారు 36 ఏండ్ల క్రితం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన ఎస్సీ కార్పొరేషన్ వాణిజ్య దుకాణాల సముదాయం నిరుపయోగంగా మారింది.ఉపయోగం లేకపోవడం,మరమ్మతులు నోచుకోక పోవడంతో ప్రయోజనం లేకుండా పోతోంది.నిరుద్యోగులకు అద్దె ప్రాతిపదికన కేటాయించి ఎస్సీ కార్పొరేషన్‌కు ఆదాయం సమకూర్చుకోవాలనే ఉద్దేశంతో నవాబ్ పేట్ మండల కేంద్రంలో 1989 సంవత్సరంలో ఇంద్రారెడ్డి హయాంలో 36 ఏండ్ల క్రితం నిర్మించిన ఈ దుకాణాల సముదాయం మరమ్మతు చేయించకపోవడంతో కొన్ని ఏండ్లుగా అద్దె ఆదాయం ఎస్సీ కార్పొరేషన్ కోల్పోతోంది.ప్రస్తుతం ఈ ఏరియా వ్యాపార,వాణిజ్య పరంగా వృద్ధిలోకి వచ్చింది.మున్ముందు మరింత అభివృద్ధి చెందే అవకాశాలున్నాయి.కానీ దుకాణాల నిర్వహణ లేకపోవడంతో అలంకార ప్రాయంగా మారాయి.మరమ్మతులు చేసి అభివృద్ధిలోకి తీసుకురావాల్సిన సంబంధిత శాఖ అధికారులు అటు వైపు కనెత్తి చూడటం లేదని మండల వాసుల నుండి ఆరోపణలు వస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు భవన మరమ్మతులకు నిధులు మంజూరు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుంది :తాసిల్దార్ రాంబాబు



మధిర జనవరి 18( ప్రజా కలం న్యూస్)

మధిర తెలంగాణ ప్రభుత్వంలో ఇంటింటి సర్వేలో కులగణన రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకొని పేరు రాకపోయినా వారు కూడా ఆందోళన చెందవద్దు రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుంది అని తాసిల్దార్ రాంబాబు పేర్కొన్నారు. రేషన్ కార్డుల సర్వే జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది తమ పేర్లు రాలేదని ఆందోళన చెందుతున్నారు కావున ఇప్పుడు పేరు రాలేదని ఆందోళన చెందవద్దని ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది మరోసారి అర్హులైన వారి నుండి దరఖాస్తు తీసుకొని రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుంది. కావున ప్రజల గమనించగలరని తాసిల్దార్ తెలియజేశారు.

## జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ను సన్మానించిన ప్రజా సంఘల నాయకులు



జనవరి 18, ప్రజాకలం ప్రతినిధి. ( వరంగల్/ పర్వతగిరి)

జనవరి 10 నుండి 12 వరకు ఢిల్లీలో జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ను నేడు వర్ధన్నపేట మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘ నాయకులు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య మాట్లాడుతూ, యంగ్ లీడర్స్ కార్యక్రమం భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ యువజన అవార్డు గ్రహీత అంబేద్కర్ వాది జక్కి శ్రీకాంత్ ఎంపిక కావడం ఎంతో శుభ సూచికం, దళిత సామాజిక వర్గం నుండి ఢిల్లీ వరకు తన జ్ఞానాన్ని పరిచయం చేసి యువతను చైతన్యపరిచి అంబేద్కర్ పూలే కాన్షీరాం సిద్ధాంతాలను గ్రామస్థాయిలో తెలియజేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న నాయకుడు అని, భవిష్యత్తులో గొప్ప స్థాయిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లందాస్ కుమార్, ప్రజా పార్టీ అధ్యక్షులు మల్లెపాక చంద్రమౌళి, అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ జంగిలీ భాస్కర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు మామిండ్ల చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, నరేష్ క్రాంతి కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపురం ప్రాథమిక పాఠశాలలో స్టీల్ వాటర్ బాటిల్స్ వితరణ

మధిర జనవరి 18( ప్రజాకలం న్యూస్) మధిర నియోజకవర్గ ఖాజీపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు ఎస్టీఎఫ్ నాయకులు కమాల్ వారి సతీమణి మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, ఖాజీపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో స్టీల్ వాటర్ బాటిల్స్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే నష్టాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్కు రెడ్డి ఉపాధ్యాయురాలు సుజాత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆదాబ్ హైదరాబాద్ క్యాలెండర్న్ ఆవిష్కరించిన తహసిల్దార్ టి.వెంకటస్వామి




జనవరి18, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి)

పర్వతగిరి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మండల ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ కొల్లూరి నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్టర్ టి.వెంకటస్వామి ఆదాబ్ హైదరాబాద్ నూతన సంవత్సర క్యాలెండర్ను సిబ్బందితో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్టార్ మాట్లాడుతూ అధికారపక్షం ప్రతిపక్షం తేడా లేకుండా నిజాన్ని నిర్భయంగా తెలియజేసే పత్రికా ఆదాబ్ హైదరాబాద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భూక్య కస్నా, అసిస్టెంట్లు నీరటి వీరేష్, పబ్బ శంకర్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 20న సాంస్కృతిక ప్రదర్శనను జయప్రదం చేయాలి



జనవరి 18, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి)

శనివారం పర్వతగిరి మండల కేంద్రంలో జనవరి 20వ తేదీన జరగబోయే సాంస్కృతిక ప్రదర్శనలు జయప్రదం చేయుటకై పర్వతగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య మాదిగ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా మాసాని గోపాల్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి జిల్లా ధర్మయ్య మాదిగ మాట్లాడుతూ, 20వ తారీకు జరగబోయే సంస్కృతిక ప్రదర్శనను కనివిని ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని గ్రామానికి 20 డప్పులకు తగ్గకుండా రావాలని అధిక్రమంలో మాల సోదరులు అందరూ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకు మద్దతిస్తున్న బీసీ నాయకులను దుర్భాషలాడడం తగదని వెంటనే మీరు జ్ఞానోదయం అయ్యి వర్గీకరణకు సపోర్ట్ చేయాలని హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో చిన్నపాక శ్రీనివాస్ కల్లెడ మాజీ సర్పంచ్, జంగిల్ బాబు, దెబ్బట నర్సయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యూత్ నాయకులు బొట్ల మధు, బొట్ల భాస్కర్, నరుకుడు రవి, వల్లందాస్ వెంకన్న, మాసాని వెంకట్, మాసాని పురుషోత్తం, మాసాని శ్రీనివాస్, డెక్క అశోక్, గడ్డం కృష్ణ, ప్రవీణ్, కనకరాజు, చిన్న పెల్లి శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2లక్షల చెక్కు అందజేత



నర్సంపేట జనవరి18, ప్రజాకలం

పట్టణంలోని యూనియన్ బ్యాంక్ అధికారులు అనారోగ్యంతో మృతి చెందిన ఓ వ్యక్తికి రూ. 2లక్షల భీమా చెక్కును అందజేశారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం కింద ఏడాదికి రూ.436 చెల్లించి నల్లబెల్లి మండలానికి చెందిన చల్లా యాదగిరి ఇన్సూరెన్స్ చేసుకున్నట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. గత సెప్టెంబర్ నెలలో యాదగిరి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో యూనియన్బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్,బ్యాంక్స్టాఫ్ రాజేందర్, బ్యాంక్ మిత్ర అడ్డగట్ల శంకర్, పడాల రాజు మృతుని భార్యకు చెక్కు అందజేశారు.

## గూడ యాదగిరి కి నివాళులర్పించిన ఎమ్మెల్యే:సామేల్

అడ్డగూడూర్ /జనవరి 18(ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచులు గూడ చెమ్మయ్య,శ్రీనివాస్ ల తమ్ముడు గూడ యాదగిరి అనారోగ్యంతో అకాల మరణం చెందగా కోటమర్తిలో యాదగిరి భౌతిక గాయానికి పూలమాల వేసి నివాళు లర్పించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్.మృతిని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు.ఆయనతోపాటు మోత్కూర్ మార్కెట్ చైర్మెన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ,గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమయ్య గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ వేముల బిక్షం గౌడ్,చంద్రమౌళి, తిరుమలగిరి మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలత రాము గౌడ్,కుంట బిక్షం



రెడ్డి,ఎండి షకిల్,గునిగంటి మహేష్,చిప్పలపల్లి గిరిబాబు,మందుల చిన్న బయన్న,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి నరేష్ గౌడ్,పలు ప్రజా సంఘాల నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజామాబాద్ వేదికగా PMJ జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం

### - తెలంగాణలోని PMJ షోరూమ్‌ల వరుసలో మరో కొత్త అవుట్‌లెట్‌ను నిజామాబాద్ ఎమ్మెల్యే శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు...







**నిజామాబాద్, జనవరి 18 (ప్రజాకలం ప్రతినిధి):**

దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెల్లరీ బ్రాండ్ అయినటువంటి PMJ జ్యువెల్స్ ఆధ్వర్యం లో నిజామాబాద్ లో కొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. నిజామా బాద్ ఎమ్మెల్యే శ్రీ ధన్‌పాల్ సూర్యనారా యణ గుప్తా, PMJ జ్యువెల్స్ తెలంగాణ క్లస్టర్ హెడ్ శ్రీ మహేశ్వరం మధన్ కుమార్, PMJ జ్యువెల్స్ నిజామాబాద్ స్టోర్ హెడ్ శ్రీ వడ్నాల కమల్‌లతో కలిసి ఈ కొత్త అవుట్‌లెట్‌ను ప్రారంభించారు. ఈ ఎలైట్ షోరూమ్ PMJ యొక్క నమ్మకమైన కస్టమర్లతో నిండిపోయిం ది. వారంతా ప్రారంభోత్సవం సందర్భంగా ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. నిజామాబాద్‌లోని స్థానిక కస్టమర్ల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని ఈ స్టోర్ ప్రత్యేకంగా రూపొందించబడింది. ముఖ్యంగా వజ్రాలు, బంగారం, విలువైన రాళ్లతో కూడిన డిజైన్ల విస్తృత ప్రదర్శన ఉంటుంది. PMJ ఆధ్వర్యం లోని అత్యుత్తమ కలెక్షన్ తో పాటు ఇంతకు ముందు చూడని డిజైనర్ ఆభరణాల శ్రేణి, హాండ్ మేడ్ ఆభరణాల సృజనాత్మకతతో పాటు ప్రాంతీయ సాంస్కృతిక, వివాహ ఆభరణాల ప్రదర్శనే కాకుండా ఆఫీసు, పార్టీ వేర్, సాధారణ రోజువారీ దుస్తులకు తగిన తేలికపాటి క్రియేషన్లు స్టోర్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ నూతన స్టోర్ తన వినియోగదారులందరికీ ఆధునాతనంగా, అత్యుత్తమమైన ఇంతకు ముందు ఎప్పుడూ చూడని డిజైనర్ తో అద్భుతమైన వజ్రాల పెళ్లి ఆభరణాల విస్తృత శ్రేణిని అందిస్తుందని హామీ ఇచ్చింది. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా నిజామాబాద్ ఎమ్మెల్యే శ్రీ. ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా.... ఈ చిరస్మరణీయ కార్యక్రమం గురించి తన ఆలోచనలను పంచుకుంటూ.., "నిజామాబాద్‌లోకి PMJ జ్యువెల్స్ విస్తరించడం ఆనందంగా ఉంది. అంతే కాకుండా నాణ్యత, చేతిపనుల పట్ల వారి నిబద్ధత ప్రశంసనీయం. ఈ కొత్త స్టోర్ నిజామాబాద్ తో పాటు చుట్టుపక్కల ప్రజలకు అద్భుతమైన ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని, ఈ ఆసక్తిని మరింత పెంచుతుందని నేను నమ్ముతున్నాను" అని అన్నారు. ఈ సందర్భంగా మహేశ్వరం మధన్ కుమార్, వడ్నాల కమల్ తమ ఆనందా న్ని వ్యక్తం చేస్తూ.., 'PMJ జ్యువెల్స్ ప్రసిద్ధి చెందిన రిటైల్ షాపింగ్ చేసే సమయంలో వ్యక్తిగతీకరించిన ఆతిథ్యాన్ని అనుభవించడానికి మేము ప్రతి ఒక్కరినీ స్వాగతిస్తున్నాము. నిజామాబాద్‌లోని మా PMJ జ్యువెల్స్ కొత్త స్టోర్ సైతం ఇన్ని సంవత్సరాలుగా PMJ కొనసాగిస్తున్న ఘనమైన వారసత్వాన్ని ప్రతిధ్వనిస్తుంది" అని అన్నారు. దక్షిణ భారతదేశంతో పాటు PMJ అంతటా విస్తరించి ఉన్న PMJ స్టోర్‌ల వృద్ధిలో ఈ నూతన చేరిక... దూకుడుగా ముందుకు సాగుతున్న ఈ బ్రాండ్ యొక్క విస్తరణ ప్రణాళికలను ప్రతిబింబిస్తుంది. PMJ జ్యువెల్స్‌లోని డిజైన్‌లు... భారతీయ స్వర్ణకారుల అద్భుతమైన నైపుణ్యం, కళాత్మకతలను ప్రతిబింబిస్తాయి. ఈ శుభ సందర్భంగా PMJ సంస్థకు చెందిన విశ్వసనీయ కస్టమర్‌లు పాల్గొని.. ఈ వేదికలో ప్రదర్శించబడిన కొత్త డిజైన్‌లపై ఓ లుక్కేశారు.

## శ్రీ విష్ణు శివాలయం వద్ద ఘనంగా అన్న ప్రసాదం వితరణ

శామీర్ పేట / జనవరి 18 ( ప్రజా కలం ప్రతినిధి ) :



శ్రీ విష్ణు శివాలయం వద్ద ఘనంగా అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు. శనివారం మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి శ్రీ విష్ణు శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్దమర్రి గ్రామానికి చెందిన టేకుల కమలమ్మ హన్మంత్ రెడ్డి దంపతులు అన్న ప్రసాదం వితరణ చేపట్టారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## శాలిగౌరారం మార్కెట్ చైర్మెన్ పాదురి శంకర్ రెడ్డి ని సన్మానించిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్

శాలిగౌరారం/జనవరి18(ప్రజాకలం ప్రతినిధి)



శాలిగౌరారం మండలం వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మెన్ గా నియామకం అయినటువంటి పాదూరి శంకర్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ అనంతరం శంకర్ రెడ్డి కి సన్మాన కార్యక్రమం చేశారు ఇట్టి కార్యక్రమంలో చింతలూరి శ్రీరంగం బొమ్మ గాని రవి గిరి గాని యాదగిరి వెంకన్న రవి రాజయ్య బాకి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## సర్వే పారదర్శకంగా చేపట్టాలి



తుర్కపల్లి, జనవరి 19(ప్రజా కలం ప్రతినిధి)

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మితంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేను పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్, ఏవో ఉమాశ్రీ ,డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ఐ జహంగీర్, ఏ ఈ ఓ, లు అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్టీఆర్ 29 వ వర్ధంతి వేడుకలు

భూదాన్ పోచంపల్లి: జనవరి 18,(ప్రజా కలం ప్రతినిధి)

పురపాలక కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు పార్టీ నాయకులు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ అవర్ హై అంటూ నినాదాలతో ముగించారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ ఎన్టీఆర్ అందరి గుండెలలో చేష్మరణీయంగా నిలిచిపోయాడని ఆయన భూమి మీద లేకున్నా అందరి మనసులో ఉన్నారని



పలువురు నేతలు వ్యక్తం చేశారు. పేద ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు . ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అంగన్వాడీలో బడి పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అడక్ కమిటీ మెంబర్ మీసాల నరసింహ ,మాజీ పట్టణ అధ్యక్షుడు బైరు లక్ష్మయ్య ,భారత భూషణ్ ,వేముల వాసుదేవ్, వలందాస్ బక్కయ్య, మంత్రి రాములు కుక్కలి మహేష్, మక్తాల లక్ష్మీనరసింహ ,ఈపూరి బాలయ్య, దూలం ధనంజయ, కురువేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎంఆర్ఆర్ యువసేన మండల అధ్యక్షుడిగా శివ యాదవ్ నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం, జనవరి 18, (ప్రజాకలం):**

మంచాల మండల ఎంఆర్ఆర్ యువసేన అధ్యక్షుడిగా మండల పరిధిలోని అస్మత్పూర్ గ్రామానికి చెందిన మంతని శివయాదవ్ నియమితులయ్యారు. శనివారం పదవికి సంబంధించిన నియామకపత్రాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంఆర్ఆర్ యువసేన ప్రతినిధులు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సామజిక కార్యక్రమాల్లో కూడా ముందుండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు నిరంతరం అండగా ఉంటుందని అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఎంఆర్ఆర్ యువసేన నియోజకవర్గ ఇంఛార్జ్ గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, పాత్లోత్ శ్రీనివాస్ నాయక్, పెర్క మూర్తి, ఏర్పుల రాజు ఓరుగంటి లింగంగౌడ్, బద్దుల ఐలయ్య, మార సురేష్, యశమోని శేఖర్, బూరుగు ఐలేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, కసరమోని రాజేష్ యాదవ్, సొప్పరి దశరథ కిషన్ నాయక్, రావుల నాగరాజు, పాండాల శ్రీనివాస్, పుట్ట తిరుమల్, నరేందర్ రెడ్డి, మాదం ప్రభాకర్, జనార్దన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరుపై హర్షం


తుర్కపల్లి, జనవరి 19(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయనికి 10 లక్షల రూపాయల సిసి రోడ్డు మంజూరి చేయడం హర్షణీయమని యూత్ కాంగ్రెస్ నాయకుడు బాలు యాదవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణానికి 10 లక్షల రూపాయల సిసి రోడ్డు కోసం నిధులను మంజూరు చేయడం పట్ల ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు? బీర్ల ఐలయ్య సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గుండెబోయిన సాయి యాదవ్, గుడి పూజారి శివ మూగే మల్లయ్యయాదవ, సంఘం అధ్యక్షుడు కసిరబోయిన చంద్రయ్య యాదవ్, శ్రీను, మల్లేష్ ,రవి, రాజు,శీను, తదితరులు పాల్గొన్నారు



## మహేశ్వరం ఆస్పత్రి అభివృద్ధికి

# ప్రభుత్వం చేయూత


సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కేఎల్ఆర్

### కాంగ్రెస్ తోనే ఆరోగ్య భద్రత

### 27మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన

### మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జనవరి 18,(ప్రజా కలం)

గ్రామాల్లో అనారోగ్యం, రోగాలతో బాధపడుతున్న వారిని గుర్తించి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.

ఇవాళ తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో 27మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు.


ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు ఆరోగ్య భద్రత పెరిగిందన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న రోగులను ముందే గుర్తించి ఆస్పత్రుల్లో చేర్పితే ముందే ఆర్థిక సహాయం (ఎల్ ఓ సి ) లెటర్ ఆఫ్ క్రెడిట్ అందిస్తామని కిచ్చెన్న సలహా ఇచ్చారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఎన్ని కోట్లు ఖర్చు అయినా... కాంగ్రెస్ ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులతో కేఎల్ఆర్ అన్నారు. పేదలకు వరంగా మారిన సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ సేవలు, వైద్య సౌకర్యాలను ప్రజలందరికీ తెలియజేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. సీఎం రేవంత్ గారికి మరోసారి కృతజ్ఞతలకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులతోపాటు ఆయా గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్



మహేశ్వరం, జనవరి 18, (ప్రజా కలం)

మహేశ్వరం మండల అమీర్ పేట్ గ్రామానికి చెందిన మంగలి యాదయ్య, కమ్మరి బుచ్చి బాబు కు గతంలో అనారోగ్యం కారణాలతో వైద్య ఖర్చుల నిమ్మితం కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ ని సంప్రదించగా కేఎల్ఆర్ రంగారెడ్డి ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు గారిచే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను మంగలి యాదయ్య, కమ్మరి బుచ్చిబాబు కు కేఎల్ఆర్ అందజేయడం జరిగింది. మహేశ్వరం మండలంలో 27 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కేఎల్ఆర్ మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గోల్లూరి,కాంగ్రెస్ నాయకులు చాకలి యాదయ్య, ఆవుల యాదయ్య, గాజుల ఆనంద్, గల్ల శ్రీకాంత్,చందరమోహన్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా




భువనగిరి, జనవరి 18 (ప్రజా కలం)

అన్ని అర్హతలు ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కార్యదర్శివర్గ సమావేశం మండల కార్యదర్శి వర్గసభ్యులు ఏదునూరి మల్లేశం అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహా పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి బిఆర్ఎస్ పాలనలో అనేక సార్లు పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెట్టి అధికారుల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రజా సంక్షేమం పట్టకుండ, ప్రజలను ఇబ్బంది పెట్టిన బిఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ పార్టీకి అధికారమిస్తే గెలిచే వరకు అనేక సంక్షేమ పథకాలు ప్రకటించిన ఈ ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. అమలు చేయడంలో గత ప్రభుత్వ విధానాలే అమలు చేస్తుందని విమర్శించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తానన్న ఈ ప్రభుత్వం ఒక్కొక్క గ్రామంలో 100 నుండి 200 మంది దాకా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకుంటే కేవలం 20 నుండి 50 మందికి మాత్రమే రేషన్ కార్డులు సాంక్షన్ అయినట్టు చెప్తున్నారని అన్నారు. మరి మిగతా వారి పరిస్థితి ఏమి కావాలని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వము అర్హత కలిగి దరఖాస్తు చేసుకొన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని రేషన్ కార్డులు అందరికీ ఇచ్చేవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని నర్సింహ హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మున్సిపాలిటీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం
- నార్సింగ్ కోకాపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్


పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జనవరి, 18 (ప్రజా కలం)

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగ్ కోకాపేట మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

శనివారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ప్రకాష్ గౌడ్ నార్సింగి మున్సిపల్ పరిధిలో గల 4,5,6, 7వ వార్డులలో రూ.7.60 కోట్లతో కమ్యూనిటీ హాల్స్, మోడ్రన్ టాయిలెట్స్, సిసి రోడ్లు , డ్రైనేజీ అభివృద్ధి పనులను ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుందని గత ప్రభుత్వ అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా సంక్షేమం రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. నార్సింగ్, కోకాపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ జ్ఞానేశ్వర్,మున్సిపల్ చైర్ పర్సన్ మైలరం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ గోపాల విజయ్,నార్సింగి అగ్రికల్చర్ మార్కెట్ ఛైర్మన్ కోట వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ ఛైర్మన్ తలారి మల్లేష్, కౌన్సిలర్స్ అరికె దుర్గేష్ యాదవ్, గంగిడి శివా రెడ్డి , పత్తి శ్రీకాంత్,పత్తి ప్రవీణ్ కె.లక్ష్మీ ప్రవల్లిక కిరణ్,గున్నాల అమరేందర్ రెడ్డి, జి.వెంకటేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి, డి ఈ నరేష్ కుమార్, మేనేజర్ యోగేష్ , ఏఈ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది ముఖ్య ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలకు పెద్దపీట వేస్తున్న రేవంత్ ప్రభుత్వం




### ఏంపిఎల్ విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన టీపీసీసీ శ్రీనివాస్ గౌడ్

కడ్తాల్, జనవరి 18, (ప్రజా కలం)

కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో నిర్వహించిన మైసిగండి ప్రీమియర్ లీగ్ (ఏం పి ఎల్ ) విజేతలకు శ్రీనివాస్ గౌడ్ మొదటి బహుమతిని అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు క్రీడలకు పెద్ద పీట వేస్తున్నారని దేశంలో నే తెలంగాణ అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దాలని ప్రపంచం తో పోటీపడే విధంగా తెలంగాణ క్రీడాకారులకు చేయూత నిస్తున్నారని ఫోర్త్ సిటీ లో అవుట్ డోర్, ఇండోర్ స్టేడియాలకు రూపకల్పన చేస్తుస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు యువత కు క్రీడాలతో పాటు ఉద్యోగ, ఉపాధి చదువులకు సహకారం అందిస్తామని యువత కు మోటివ్ క్లాస్ లూ నిర్వహిస్తామని శ్రీనివాస్ గౌడ్ అన్నారు మొదటి విజేతలకు (మైసిగండి 11 స్టార్ టీమ్) ను టీపీసీసీ శ్రీనివాస్ గౌడ్ ద్వారా 30116 రూపాయల నగదు బహుమతి అందించగా, రెండో బహుమతి చౌహాన్ విజేతలకు మాజీ వార్డు సభ్యులు రాందాస్ నాయక్ 16116 రూపాయల నగదు బహుమతి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో హీరా సింగ్ నాయక్,మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, రెడ్డి నాయక్, తులసిరామ్ నాయక్, రాజేష్, బిక్కు అమర్ సింగ్ ,శివకుమార్ ,సాయి, సుధీర్ సుమన్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డులో భారీ అగ్ని ప్రమాదం

**- చెత్తలో చెలరేగుతున్న మంటలు - ఆర్పడానికి ప్రయత్నం చేస్తున్న అగ్నిమాపక, మున్సిపల్ సిబ్బంది**

**- ఐదు గంటల పాటు విస్తరించిన అగ్ని ప్రమాదం**



**గజ్వేల్:18 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )**

గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని చెత్త డంప్ యార్డులో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. శనివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో డంపింగ్ యార్డులోని చెత్తకుప్పల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు దాదాపు ఐదు గంటల పాటు భారీగా మంటలు చెలరేగుతుండగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది నీటితో మంటలు ఆర్పడానికి ప్రయత్నించారు. మంటలు పూర్తిగా ఆరిపోక కొనసాగుతూనే ఉన్నాయి. ప్రతి ఏడాది గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ డంప్ యార్డులో ఇలా అగ్నిప్రమాదం కావడం సర్వసాధారణమైంది. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ



లోని వివిధ వార్డుల నుండి సేకరించిన చెత్త, మరియు దవఖాన, ఫార్మసి షాప్ లలో,రోడ్డుపై గల షాపులలో సేకరించిన చెత్త చెత్తకుప్పల్లో మంటలు చెలరేగి దగ్ధమై పట్టణమంతా భారీ స్థాయిలో దుర్గంధ పూరితమైన పొగ కమ్ముకుంటుంది. దీనివల్ల వాతావరణం కాలుష్యం అవుతుంది. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య డంపింగ్ యార్డ్ కు చేరుకొని వారు మాట్లాడుతూ పాత చెత్త వల్లే ఘటన జరిగిందని అన్నారు. గతంలో పట్టణ నివాస, వ్యాపార, పరిశ్రమల, ఆసుపత్రుల నుండి సేకరించిన చెత్తను ఒకే చోట వేయడంతో ఎండవేడిమికి రసాయనిక చర్యల వల్ల అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అగ్నిప్రమాదం కూడా పాత చెత్త కుప్పల్లోనే జరిగింది. గత కొన్ని నెలలుగా తడి పొడి హానికరమైన చెత్తను వేరువేరుగా సేకరించి కంపోస్ట్ ఎరువుగా మార్చుతున్నాం. ప్రస్తుతం జరిగిన ప్రమాదంలో మంటలు ఆర్పడానికి చర్యలు కొనసాగిస్తున్నాం. భవిష్యత్తులో మున్సిపాలిటీలో ఇలాంటి ఘటనలు పునరావృతం కావు.





## బీసీ కులాల పేర్ల మార్పు, పర్యాయ పదాల చేర్పునకు నేటి తో ముగిసిన అభ్యంతరాల గడువు

హైదరబాద్ జనవరి 18 : బీసీ కమిషన్ 03వ తేది నాడు ఎనిమిది (8) కులాలకు సంబంధించి పేర్లలో మార్పు, పర్యాయ పదాలు జోడింపునకై నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. విజ్ఞప్తుల స్వీకరణకు 15 రోజుల సమయం కేటాయించింది. నేటితో (18-01-2025) ఆ గడువు ముగిసింది. మొత్తంగా ఆయా కుల సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని తమ తమ అభ్యంతరాలను, విజ్ఞప్తులను అఫిడవిట్ రూపంలో ఖైరతాబాద్ లోని కమిషన్ కార్యాలయంలో సమర్పించడం జరిగింది. దాదాపుగా500 కు పైగా అభ్యంతరాలను, విజ్ఞప్తులను అఫిడవిట్ రూపంలో కమిషన్ స్వీకరించింది.కమిషన్ కు వచ్చినటువంటి ఈ అఫిడవిట్ లను కూలంకషంగా పరిశీలించి తెలంగాణ కులాల సంస్కృతికి భంగం కలగకుండా, ముఖ్యంగా సమాజం లో తిట్టు పదాలుగా ఉన్నటువంటి కొన్ని కులాల పేర్ల మార్పు విషయం లో ఒక నిర్ణయం తీసుకోవాలని కమిషన్ భావిస్తుంది . భవిష్యత్ లో ఆయా కులాలకు సంబంధించిన విద్యార్థులు , యువకులు, ఉద్యోగులు ఎలాంటి న్యూనత భావానికి గురికాకుండా ఉండేలా కమిషన్ ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఇదిలా ఉండగా "బూంజువ" కులం విషయం లో జిల్లాల పరిమితులను ఎత్తివేయాలని, గొర్రెలు, మేకలు పెంపకం కుల వృత్తిగా గల ఉమ్మడి అధిలాబాద్ జిల్లాలోని "ధన్గర్" అనే కులం వారిని బీసీ జాబితా లో చేర్చాలని ఆయా కులాల వారు కొరడం జరిగింది.


**SOUTH CENTRAL RAILWAY**

Follow us on @SCRailwayindia Details of the Tender Notices of S.C Railway can be seen on our website : www.scr.indianrailways.gov.in

**E-auction Notice:-NED Division/SCR/E-Auction/2022 Dt. 17.01.2025**

PUB/0051

The Senior Divisional Commercial Manager, South Central Railway, Nanded Division on behalf of the President of India, invites e-auction from the Indian Nationals/firms above the age of 18 years for awarding leasing of SLR/VPU, Catering, Pay & Use toilets, Advertisement, Misc-static-services and Parking contracts at various locations over Nanded Division which are notified in the **https://www.ireps.gov.in/** website. Details are given below:

| SN | Catalogue No | Date of Auction | Auction Start Time | Auction Closing time | Remarks/Details |
|---|---|---|---|---|---|
| 1 | NED-Parcel-33-NED | 03.02.25 | 10:15 | 17:15 | Parcel SLR leasing in train No. 17662/F1,F2,R1, 16004/F1,F2,R1, 17232/F1,F2,R1, 12788/F1,F2, R1 12485/F1, 22723/F1,17254/F1, 17664/F1, F2,R1, 22709/F1, 12072/F1 20812/F1, 17630/F1, 17406/F1,R1, 17410/F1,F2,R1, 17618/F1,F2,R1, 17614/F1, 17409/F2,R1, 17611/F1,F2,R1, 16594/F1, 17648/F1,R1,& VP in train No.12715/16 for a period of 2 years. |
| 2 | NED-PARK-22-NED | 03.02.25 | 11:00 | 12:20 | Parking contracts at Lasur, Basmat, Sahasrakund, Purna, Bhokar, & Rotegoan Railway stations for a period of 3 years. |
| 3 | NED-ADVT-22-NED | 03.02.25 | 10:30 | 13:10 | Advertisement through vinyl wrapping on exterior surface full face in train no. 12753/54(1 rake), 22723/24(1rake), 12767/68/17619/20/21/22 (1 rake), 17614/13(2 rakes), 22709/10(1 rake), 12715/16(4rakes) & 17630/29(2 rakes) for a period of 3 years<br>Advertisement through hoardings OOH Cluster-I, II, III, IV for 3 years & RDN Cluster-I (for 5 years) ,II & III for a period of 3 years. |
| 4 | NED-CATE-13-NED | 03.02.25 | 10:00 | 14:10 | **GMU TEA STALL CONTRACT** Selu (63), Chudawa (17), Karanjgaon(54),Kodi(59), Daulatabad(57), BodhadiBujrug,(50),Satuna(60), & Parsoda(55) for a period of 05 years.<br>**SMU- TEA STALL CONTRACT** Adilabad (13), Partur (33), Ranjani (38), Pingali(36), Karmad(31), Chondi(37), Limbagoan(18), Kanhargoan(30), Pergaon(24), BarsiTakli(20), Nandapur(26), Mugat(16), Hadgaon(28), Hingoli(32) & Sahasrakund (25) for a period of 05 years |
| 5 | NED-PnU-23-NED | 03.02.25 | 12:00 | 13:00 | Pay & Use toilets contract at Adilabad, Himayat Nagar, Rotegaon, Kinwat & Hingoli Railway station for a period of 3 years. |
| 6 | Misc-static-4-NED | 03.02.25 | 11:15 | 14:55 | **1.** Water Vending Machine in various locations at Over Nanded Division for a period of 5 years.<br>**2.** Parcel scanner at NED & AWB Railway station for a period of 5 years. |

Interested parties and contractors to take note of this and go through the website as mentioned above for more details and related information about the E-Auction notice.

For further details, please contact the office of the Sr. Divisional Commercial Manager, Nanded division, Nanded-431605 of the undersigned on any working day between **10:00 hrs to 17.00 hrs.**

A0065 **Sr. Divisional Commercial Manager, Nanded**





# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

**-సాకులు చూపి సంక్షేమ పథకాల్లో కోత విధించడం సరికాదు**

**-గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్....**



గజ్వేల్:18 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు అందించాలని ప్రజాపాలనలో స్వీకరించిన అప్లికేషన్లలో కేవలం 30% మందిని మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించి మిగిలిన వారికి మొండి చెయ్యి చూపడం సరికాదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ నాయకుల,ప్రభుత్వ పెద్దల మాటలు కోటలు దాటేటట్లు ఉంటే అమలులో మాత్రం చేతలు గడప దాటని తీరుగానే ఉన్నాయన్నారు. ఎన్ని లక్షల మందికైనా ఎటువంటి కోతలు లేకుండా రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటించినప్పటికీ లక్షలాది మంది అప్లయ్ చేసుకోగా గ్రామ సభల్లో ప్రదర్శించాలని అప్లయ్ చేసిన దరఖాస్తు దారుల్లో 30-40% మందిని కూడా లబ్ధిదారులుగా గుర్తించలేదని అన్నారు. గ్రామ సభల్లో అర్హులను గుర్తిస్తామని చెప్పిన ప్రభుత్వం కొంతమందిని మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించి గ్రామాలకు పంపడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు.

ఏ ప్రాతిపాధికన రేషన్ కార్డుల లబ్ధిదారులను గుర్తించారో కనీసం ఆ మార్గదర్శకాలు పాటించకుండా గ్రామసభల్లో నిర్ణయం చేయాల్సిన లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వమే గ్రామాలకు పంపడం సరికాదన్నారు. ప్రభుత్వం కేవలం కొద్దిమందికే సంక్షేమ పథకాలను అందించి పథకాలు అందరికీ ఇచ్చేశాం అనే పద్ధతిలో ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. రైతు భరోసాలో కోతలు పెట్టడం,జీరో కరెంట్ బిల్లుల విషయంలో, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ విషయంలో, ఇందిరమ్మ భరోసాలో ఉపాధి కూలీల విషయంలో కోతలు పెట్టడం, ఋణ మాఫీ విషయంలో సగం మందికి కూడా మాఫీ చేయకుండానే మాఫీ జరిగిపోయిందని చెప్పడం, అర గ్యారంటీని ఆమలు చేసి ఆరు గ్యారంటీలు ఆమలు చేశామని అబద్దాలు ప్రచారం చేయడం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారి పోయిందాన్నారు. గ్రామాలకు పంపిన రేషన్ కార్డు లబ్ధిదారుల జాబితాలో పేర్లు రాని వారిలో ఆందోళన పెరుగుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి మిగితా లబ్ధిదారుల విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్ధిదారులందరికి రేషన్ కార్డులతో పాటు అన్ని సంక్షేమ పథకాలను ఎలాంటి కోతలు లేకుండా సాకులు చూపకుండా అందరికీ వర్తింప చేయాలని లేని పక్షంలో అర్హులైన లబ్ధిదారులందరిని ఏకం చేసి ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన తెలపాల్సి వస్తుందని హెచ్చరించారు.



## ధర్మజాగృతి మహాసభ ను విజయవంతం చేయాలి

**బిగజ్వేల్ పట్టణ బిజెపి నాయకులు నాయిని సందీప్,**

**సోమేశ్వరు పంతులు బార్ అరవింద్,**

గజ్వేల్:18 జనవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి )

నా దేశం నాధర్మం సనాతన బోర్డే మన లక్ష్యంగా జనవరి 19న ధర్మజాగృతి మహాసభను అన్ని హిందూ ధార్మిక సంఘాల ఆద్వర్యంలో జరగబోయే సనాతన హిందూర్మజాగృతి సేవా సంస్థ చేపడుతున్న ఇట్టి ధర్మజాగృతి మహాసభకు చిన్న, పెద్ద,యువతి,యువకులు,హిందూ బందువులందరూ కదలి రావాలని మీతో పాటు మరో ముగ్గురిని తీసుకొని వచ్చి మన హైందవ ఐక్యతను చాటాలని తెలియజేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి కీ ఎల్ఓసి అందజేత

గజ్వేల్ నియోజకవర్గం:18 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన మన్నే వెంకటయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ



పాండు గౌడ్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో బాధితునికి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్త 225000 రూపాయలు ఎల్ఓసి శనివారం రోజు అందజేశాడు. వారితో పాటు తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ కిష్టగౌడ్, బేతి నరేందర్ రెడ్డి,మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ కరుణాకర్, గ్రామ అధ్యక్షుడు మహేష్,తాండ శ్రీనివాస్ గౌడ్, చెక్కలి రాములు,కోపరేటివ్ డైరెక్టర్ తలకొక్కుల రాములు, జుట్టు సుధాకర్, బేతి మధుసూదన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ ,దుర్గా ప్రసాద్ గౌడ్,మ్యాకల శ్రీనివాస్, బోయిని మల్లేష్, తాడెం గణేష్,తాడెం బాబు, మేర వెంకటేష్, పోచయ్య, నర్సింలు, కనకయ్య,మన్నే రఘుపతి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై కేసు పెట్టారు



గజ్వేల్ నియోజకవర్గం:18 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం జగదేవ్పూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పై కుట్రపూర్తంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన పశు వుల రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జగదేవపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోసానిపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి మచ్చ గణేష్, ఉపాధ్యక్షులు జంగని బాలకృష్ణ, ఉదయ్ కిరణ్ కోశాధికారి కురాడపు బాబు అధికార ప్రతినిది తప్పెట్ల కరుణాకర్, ప్రచార కార్యదర్శి పైసా స్వామి వివిధ గ్రామాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మరియు ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది

## జనవరి21న హైదరాబాదులో లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయండి.

నిజామాబాద్,

(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 18:



మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ,లెనిన్ కృషిని, రచనలను మననం చేసుకుందామని, 2025 జనవరి 21వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు, హైదరాబాదులో, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మోర్తాడ్ మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి జి.కిషన్ మాట్లాడుతూ, జనవరి 21 నాటికి మార్క్సిస్టు మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండుతున్నదని,ఈ సందర్భంగా సంవత్సర కాలం పాటు 2024 జనవరి 21 నుండి 2025 జనవరి 21 వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేయాలని, రచనలు అధ్యయనం చేయాలని, సభలు, సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చిందని తెలిపారు. ప్రపంచంలో కమ్యూనిస్టు సిద్ధాంతానికి మార్క్సిజం-లెనినిజమే ప్రామాణికము, పెట్టుబడి దారి వ్యవస్థను ఎంతమందించి శక్తి కేవలం వీటికి మాత్రమే ఉందన్నారు. లెనిన్ నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా ఆర్థిక, రాజకీయ,సామాజిక, సాంస్కృతిక, పరిస్థితులను పరిశీలించి, సిద్ధాంతాలను తయారు చేయాల్సి వస్తుందని నిరూపించారని వారు కొనియాడారు. భారతదేశంలో కూడా కమ్యూనిస్టు పార్టీ విప్లవాన్ని సాధించడం కోసం మార్క్సిజం-లేనినిజం,మావో ఆలోచన విధానం వెలుగులో ప్రయాణించడం ద్వారా సాధించడం జరుగుతుందని అందులో భాగంగా లెనిన్ 100వ వర్ధంతి ముగింపు సభను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభలో ప్రారంభోపన్యాసం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగయ్య చేస్తారని, "ప్రస్తుత పరిస్థితులలో లెనినిజం ప్రాధాన్యత" అంశంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కె రమఅధ్యక్షత వహిస్తారనీ, "రష్యాలో పెట్టుబడిదారీ విధానాభివృద్ధి"అంశంపై పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి కృష్ణ అధ్యక్షత వహిస్తారనీ, " పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశే సామ్రాజ్యవాదం"అంశంపై వీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎస్ఎల్ పద్మఅధ్యక్షత వహిస్తారని," అతివాద కమ్యూనిజం ఒక బాలారిష్టం" అంశంపై జి భార్గవ సోషలిస్టు ఇనిషియేటివ్ కేంద్ర నాయకులు జి భార్గవ్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణ అధ్యక్షత వహిస్తారని,రష్యన్ విప్లవద్యమంలో సాహిత్యం అంశంపై ప్రముఖ రచయిత సతీష్ చందర్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే సూర్యం అధ్యక్షత వహిస్తారు. వేదిక నిర్వహణను పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి లిఎం హన్మేష్ చూస్తారు. లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దయాల్ సింగ్ జే దర్శన్ సింగ్, జై గోవింద్ సింగ్, భూమన్న, జే బాదల్ సింగ్, శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుని మృతి చాలా బాధాకరం

**మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్**

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 18.

రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుగారి ముత్యంరెడ్డి శనివారం మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ హుటాహుటిన రాయపోల్ గ్రామానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మంచికి మారుపేరుగా గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి మృతి బాధాకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి నిస్వార్థంగా పనిచేస్తూ అందరి ఆదరభిమానాలు పొందిన ముత్యం రెడ్డి మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని ఆయన పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో ప్రజాహిత పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మామిడి మోహన్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బాగన్నవారి రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట సుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డితో పాటు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అంత్యక్రియలో పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామం స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

## ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి: 18

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర అధికారిక కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నందున ఈ నెల 20వ తేదీ సోమవారం రోజున జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. తిరిగి జనవరి 27వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.



## మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై కేసు పెట్టారు

గజ్వేల్ నియోజకవర్గం:18 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం జగదేవ్పూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పై కుట్రపూర్తంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన పశు వుల రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జగదేవపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోసానిపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి మచ్చ గణేష్, ఉపాధ్యక్షులు జంగని బాలకృష్ణ, ఉదయ్ కిరణ్ కోశాధికారి కురాడపు బాబు అధికార ప్రతినిది తప్పెట్ల కరుణాకర్, ప్రచార కార్యదర్శి పైసా స్వామి వివిధ గ్రామాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మరియు ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది



# ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ - రంగారావు

కూకట్ పల్లి, జనవరి 18, ప్రజా కలం ప్రతినిధి:



విశ్వవిఖ్యాత నటసర్వబౌమ నటరత్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా వివేకానంద నగర్ చౌరస్తాలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి గొట్టుముక్కుల పెద్ద భాస్కర్ రావు మరియు ఎర్రబెల్లి సతీష్ రావు లతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని, బడుగు బలహీన వర్గాలకు మరియు యువతకి రాజకీయంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి అని, పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి పేదల గురించి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల ఆంజనేయులు, యశ్వంత్, రవీందర్రావు, శ్రీనివాస్ సాగర్, రామారావు, వాసు, జై శ్రీనివాస్, సంతోష్, శ్రీరామ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ స్థలాల వేలాన్ని అడ్డుకుంటాం - ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్ పల్లి, జనవరి 18, ప్రజా కలం ప్రతినిధి:

హౌసింగ్ బోర్డ్ స్థలాలను వేలం పెట్టీ అమ్ముకుంటే చూస్తూ ఊరుకోం అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు వచ్చిన హౌసింగ్ బోర్డ్ స్థలాలను అమ్మేస్తారని తెలిపారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో హౌసింగ్ బోర్డ్ ను అభివృధి చేశాం. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 24



ఎకరాల హౌసింగ్ బోర్డ్ భూములను సుప్రీం కోర్టుకు వెళ్లి కాపాడుకున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృధి చేయడం మానేసి భూములను అమ్మి హైదారాబాద్ ను నాశనం చేస్తున్నారని ధ్వజమేత్తారు. 6 గజాల నుండి 30 గజాల వరకు వేలం నిర్వహించడం దుర్మార్గం, జీవో నెంబర్ 6 ప్రకారం హౌసింగ్ బోర్డ్ స్థలం పక్కన ఉన్న వారికి ప్రాధాన్యత దక్కుతుందని, ప్రజా ప్రయోజనాల కోసం వదిలేయవలసిన హౌసింగ్ బోర్డ్ స్థలాన్ని వదిలేయాలి. లేకుంటే ఈ నెల 24 వ తేదిన జరిగే వేలం పాటను అడ్డుకుంటాం అని హెచ్చరించారు.

# అకారణంగా దూషించి దాడి చేసిన ఆరుగురి పై కేసు నమోదు

ఎల్లారెడ్డి జనవరి 18 ప్రజా కలం ప్రతినిధి : అకారణంగా దూషించి దాడి చేసిన ఆరుగురు పై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి పట్టణంలోని ఎర్రమన్న కుచ్చకు చెందిన బాజా దాదయ్య, టేకు కాశీరామ్ కుటుంబాల మధ్య గత కొన్ని రోజులుగా చిన్న చిన్న విషయాలకు గొడవలు జరిగేవి. ఈ క్రమంలోనే ఈ నెల 17వ తేదీన భాజా దాదయ్య తమ్ముని కొడుకు రమేష్ తమ గల్లీకి నీళ్లు రావడంలేదని, గల్లీలో వేయించిన బోరు వద్దకు వెళ్లి చూస్తుండగా కాశీరాం భార్య పోషవ్వ రమేష్ ను ఇష్టం వచ్చినట్లు తిట్టింది. దీంతో ఎందుకు తిడుతున్నారని దాదయ్య, అతడి తమ్ముని భార్య నాగమణి, శాంతలు ఆమెను అడుగుతుండగా కాశీరాం అతడి భార్య పోషవ్వ ఇద్దరు కొడుకులు రమేష్ రాములు కోడలు అనిత కూతురు సంధ్య కలిసి కట్టెలతో ఆ ముగ్గురిని ఇష్టం వచ్చినట్లు కొట్టారు. దాదయ్య తమ్ముడు బాజా కిష్టయ్య ఫిర్యాదు మేరకు దాడి చేసిన ఆరుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

## - 143 మంది విద్యార్థులు గైర్హాజరు

ఎల్లారెడ్డి జనవరి 18 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని జీవధాన్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఏవీఎం వెంకటేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని జీవధాన్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం-1లో 240 మంది విద్యార్థులకు గాను 166 మంది పరీక్ష రాయగా, 74 మంది విద్యార్థులు గైరాజరైనట్లు ఆయన తెలిపారు. అలాగే అదే పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం-2లో 227 మంది విద్యార్థులకు గాను 158 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 69 మంది విద్యార్థులు గైరాజరైనట్లు ఆయన స్పష్టం చేశారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన డిఎస్పి శ్రీనివాసులు

ఎల్లారెడ్డి జనవరి 18 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో శనివారం సహకార చట్టం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను స్థానిక డిఎస్పి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంతో పాటు పలు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. అంతేగాక ఆయా వసతి గృహాల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు కూడా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వారిని చైతన్యవంతులు చేసిన సహకార చట్టం ప్రతినిధులను డిఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సలహాదారులు షేక్ మదర్ భాష, ప్రతినిధులు లింగమయ్య, మోహన్ రెడ్డి, యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.




## అసాంఘికశక్తుల్లా మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులపై

# చట్టపరంగా చర్యలు తీసుకోండి

## -ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ

హైదరాబాద్,జనవరి18, (ప్రజా కలం ప్రతినిధి)

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగపైన భౌతికంగా, వ్యక్తిగతంగా రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడిన మాల మహానాడు నాయకులు పసుల రామమూర్తి, సుధీర్ లపై, చర్యలు తీసుకోవాలని శనివారం ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో ఎంఎస్ఎఫ్,ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పైన భౌతిక దాడులు చేసి కొట్టి చంపమని ప్రజలను రెచ్చగొడుతూ సంఘ విద్రోహ శక్తులలాగా మాల మహానాడు నాయకుడు మాట్లాడటం




రాజ్యాంగ విరుద్ధమని,ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన వారిని ఈదేశం నుండి బహిష్కరించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులను, మేధావులను,ప్రజాస్వామ్య వాదులను తప్పుబడుతూ మాట్లాడడంపై చట్టపరమైన కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసు అధికారులను కోరడం జరిగిందన్నారు.ఇలాంటి వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం,పోలీసులు చర్యలు తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పోలీసు వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇలా రెచ్చగొడుతూ ఉన్మాదంతో మాట్లాడే వారిని సభ్య సమాజం గమనిస్తుందని గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామరపు శ్రీనివాస్ మాదిగ,అజిత్ కళ్యాణ్ వాల్మీకి, ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నాపాల శ్రీనివాస్ మాదిగ,ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ,జమ్మిశేడు మహేష్ మాదిగ,అనీల్ మాదిగ,శ్రీకాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

## - సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

ఇబ్రహీంపట్నం,జనవరి18(ప్రజా కలం ):

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పిలుపునిచ్చారు.శనివారం ఇబ్రహీంపట్నం సిపిఎం ఆఫీస్ లో వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ.. సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో 2025 జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను,సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్




కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు.ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజల అధిక సంఖ్యలో హాజరు అవుతారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆరు గ్యారెంటీల్ హామీ ఇచ్చిన స్వేచ్ఛ,స్వాతంత్రం, ప్రజాస్వామ్యం అమలులో బాధ్యతారాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బిఆర్ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. ఈ మహాసభలలో రైతులు, మహిళలు,కార్మికులు, విద్యార్థి,యువజనులు సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను,చర్చించి వాటి పరిష్కార మార్గాలను,ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు.రాష్ట్ర సమగ్రాబివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ బీవీ రాఘవులు, విజయ రాఘవన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు. రంగారెడ్డి జిల్లా నుండి కూడా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి బుగ్గరాములు, మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఏల్లేష్, ముసిలయ్య,చెన్నామోని శంకర్,మండల విజయ్, జంగిలి ప్రభుదాసు,బోడ యాదగిరి, ఎర్పుల వీరేష్, చెన్నామోని రాఘవేందర్, సయ్యద్ రజాక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీఠం

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ





సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 18.

విద్యార్థినిలు చదువుల్లో రాణించి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో 8మంచి ఉన్నతమైన స్థానాలను పొందాలని విద్యార్థినిలకు మంత్రి కొండ సురేఖ సూచించారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల వద్ద నిర్మించిన బాలికల హాస్టల్ ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి మంత్రి కొండ సురేఖ ప్రారంభించి, తాసిల్దార్ ఆఫీస్ వద్ద ఇందిరమ్మ డబుల్ ఇండ్ల నమూనా నిర్మాణానికి భూమి పూజ చేశారు. మండల కేంద్రంలో 1 కోటి 54 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మోడల్ స్కూల్ హాస్టల్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మల భూమి పూజ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేరు ఫ్లెక్సీ పై లేకపోవడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో ఎమ్మెల్యే పేరు లేకపోవడం ఏంటని మంత్రి కొండ సురేఖ అధికారులపై మండిపడ్డారు. దీంతో కొద్దిసేపు బీఆర్ఎస్ కార్యకర్తలు గొడవకు దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ సిఐ సైదా, ఎస్ఐలు వారిని వారించారు. అనంతరం మంత్రి కొండ సురేఖ కలగచేసుకొని అధికారిక కార్యక్రమాలు, ప్రజలకు అందించే పథకాలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల్లో ఫ్లెక్సీ ల పై ఎమ్మెల్యే పేరు లేకుండా మళ్లీ పునవృతం కావద్దని అధికారులను ఆదేశించారు. మంత్రి కొండ సురేఖ అభివృద్ధి పనులను ముగించుకొని వెళ్తున్న క్రమంలో తన వాహనాన్ని ఆపి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించి చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి సూపర్వైజర్ గిరిజను, అంగన్వాడి టీచర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, తాసిల్దార్ చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, టిఆర్ఎస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రైమోద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ పోలీసుల అవగాహన సదస్సు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

జాతీయ రహదారి భద్రత ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం సుచిత్రలోని మెట్రో మాల్స్ సిబ్బందికి సూపర్వైజర్లతో ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి అల్వాల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్రిబుల్ రైడింగ్, చేయకూడదని వివరించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ప్రయాణం చేయకూడదని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మైనర్ బాలురు అండ్ బాలికలు డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని వివరించారు. రోడ్లపై మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పోలీస్ సిబ్బంది, మెట్రో మాల్ సిబ్బంది సూపర్వైజర్లు పాల్గొన్నారు.




## ముదిరాజులను బిసి- ఎ లో చేర్చాలి: మంత్రి

ప్రజాకలం/ మేడ్చల్ జిల్లా (ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులను బిసి- ఎ లో చేర్చాలని గుజరాత్ రాష్ట్ర మంత్రి ఆఖిల భారతీయ కోలి ముదిరాజ్ జాతీయ అధ్యక్షులు గుజారాత్ రాష్ట్ర మంత్రి కున్వర్జీ భాయ్ బవాలియా జీ డిమాండ్ చేశారు. శనివారం అఖిల భారతీయ కోలి ముదిరాజ్ జాతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అద్వర్యంలో ఆఖిల భారత కోలి ముదిరాజ్ జాతియ ముదిరాజ్ మహాసభ ఎగ్జిక్యూటివ్ సమావేశం 2025 తూర్పున హెూటల్, కావూరి హిల్స్, మాదాపూర్ హైదరాబాద్ లో జరిగింది. ఈ కార్యక్రమం మాజీ MLC తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అద్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆఖిల భారతీయ కోలి ముదిరాజ్ జాతీయ అధ్యక్షులు గుజారాత్ రాష్ట్ర మంత్రి కున్వర్జీ భాయ్ బవాలియా జీ అధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ మహాసభలో జాతీయ అధ్యక్షులు ఈ విధంగా నివేదిక చెయ్యడం జరిగింది. వివిధ రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. అంతే కాదు తెలంగాణాలో ముదిరాజ్ ల ప్రధాన సమస్య BC-D నుండీ BC-A చేర్చాలని చర్చించారు. ఈ సమావేశంలో అన్నీ రాష్ట్ర కోలి, ముదిరాజ్, ముత్తరసిలు పాల్గొన్నారు.



## మహిళ కాంగ్రెస్ లో సభ్యత్వం ఆధారంగానే పదవులు

### మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

మహిళ కాంగ్రెస్ లో సభ్యత్వం ఆధారంగానే పదవులు కట్టబెడుతున్నట్లు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు స్పష్టం చేశారు. శనివారం షాపూర్ నగర్ లోని శుభం హెూటల్ మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా జిల్లా కమిటీ నియామకాలను ఆమె ప్రకటించారు. ఈసందర్భంగా పలువురికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం సునీతారావు మాట్లాడుతూ... మహిళలు కష్టపడితేనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. కష్టపడి పని చేసిన మహిళలకు పిసిసితో పాటు ప్రభుత్వ నామినేటెడ్ పదవులను కేటాయించాలని కోరారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 30 మంది మహిళల జాబితాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు అందజేసినట్లు ఆమె తెలిపారు. మహిళలకు సముచిత స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులుగా జాజాల రమ్య, మెరుగు సునీత, జిల్లా ఉపాధ్యక్షురాలుగా జ్యోతి, జిల్లా సంయుక్త కార్యదర్శిగా శోభారాణి, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షురాలిగా జూపల్లి శోభారాణి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షురాలిగా ఖనీస్ ఫాతిమా కొంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలిగా మాధవి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రామగల్ల రమాదేవి, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్యరాణి, 121 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూర్పటి కృష్ణవేణి,114 మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పొన్నం రజిత, 116 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోజమ్మ,115 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మారుతి,117 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భారతమ్మ,118 డివిజన్ అధ్యక్షురాలు జ్యోతి,119 డివిజన్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కుత్బుల్లాపూర్ బి బ్లాక్ అధ్యక్షురాలిగా సొంటీరెడ్డి చైతన్య రెడ్డి, కుత్బుల్లాపూర్ బి బ్లాక్ ఉపాధ్యక్షురాలుగా యాస్మీన్ బేగం, 129 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమ్మాజిలకు నియామక పత్రాలను అందజేశారు.

# చెరువులను కబ్జా చేస్తే కఠిన చర్యలు

### : రంగనాథ్ జగద్గిరిగుట్ట ఆలయ భూముల కబ్జాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

### ఫిర్యాదులపై వచ్చే బుధవారం హైడ్రా కార్యాలయంలో విచారణ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టపై వున్న ఆలయ భూముల ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గోవిందరాజుల స్వామి ఆలయం కొలను, గుండం కబ్జా అవుతున్నట్టు పూజారి నరహరి వీడియోను కూడా చూసి స్థలానికి వచ్చి పరిశీలించారు. అక్కడే వున్న పరికి చెరువు కబ్జాలను స్థానికులు కమిషనర్ కు చూపించారు. జగద్గిరి గుట్ట ఆలయ సముదాయాలను, ఆలయ భూములను కమిషనర్ పరిశీలించారు. 2024 జూలైలో హైడ్రా ఏర్పాటు అయింది. అంతకు ముందు నిర్మించిన నివాసాల జోలికి హైడ్రా వెళ్ళదని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. 2024 జూలై తర్వాత జరిగిన కబ్జాలపై మాత్రం చర్యలుంటాయని హెచ్చరించారు. కుల సంఘాల పేరిట ఆలయాల భూముల కబ్జాలకు చేసి సొంతానికి వాడుకోవడాన్ని



కమిషనర్ తీవ్రంగా హెచ్చరించారు. కుల సంఘాల పేరిట కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్ముకోవడాన్ని కూడా సీరియస్ గా తీసుకున్నారు. గూగుల్ మ్యాప్స్ పరిశీలించి 2024 జూలై తర్వాత వచ్చే కబ్జాలను గుర్తించి కబ్జాదారులకు నోటీసులు ఇస్తామన్నారు. హైడ్రా పోలీసు స్టేషన్ 15 రోజుల్లో పని ప్రారంభించి కబ్జాదారుల నాన్ బెయిలబుల్ కేసులు పెడతామని హెచ్చరించారు. స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై ప్రభుత్వానికి నివేదించి వచ్చే బుధవారం జగద్గిరి గుట్ట ఆలయ భూములతో పాటు పరికి చెరువు కబ్జాలపై స్థానికులతో హైడ్రా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి అన్ని ఆధారాలతో హైడ్రా కార్యాలయానికి వచ్చి పత్రాలు అందజేయాలని సూచించారు. పరికి చెరువు పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి చెరువు కబ్జాకాకుండా కాపాడాలని అధికారులకు సహకరించాలని సూచించారు. స్థానికులు ఒక కమిటీగా ఏర్పడి దేవాలయ భూముల పరిరక్షణకు నడుం బిగించాలని సూచించారు. ఈ రెండు కమిటీల వాట్సాప్ గ్రూప్ లలో తనను యాడ్ చేసి సమాచారాన్ని షేర్ చేయాలని వివరించారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆలయ భూముల కబ్జాతో పాటు పరికి చెరువు కబ్జాలకు పరిశీలించారు. ఈసందర్భంగా వేంకటేశ్వర ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఏవీ రంగనాథ్ కి ఆశీర్వచనాలు అందజేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఇంత సమయాన్ని వెచ్చించి కబ్జాలకు పరిశీలించడంపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.

హైడ్రా రాకతో కబ్జాలు ఆగుతున్నాయని త్వరలోనే మా దేవుడు భూములకు కబ్జాల విముక్తి కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కి స్థానికులు అభినందనలు తెలిపారు. కబ్జాల నియంత్రణకు హైడ్రాతో కలసి పని చేస్తామన్నారు. హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్, దేవాయదాయ శాఖల అధికారులతో పాటు స్థానిక పోలీసులు కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయి పర్యటనలో పాల్గొన్నారు.

# పరికి చెరువును కాపాడండి

### హైడ్రా కమీషనర్ రంగనాథ్ కి స్థానిక నాయకులు సిపిఐ వినతి.

పజాకలం/ జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట వెంకటేశ్వర ఆలయం దగ్గర జరుగుతున్న కబ్జాల విషయంపై పరిశీలనకు వచ్చిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ ని జగద్గిరిగుట్ట స్థానిక నాయకులతో కలిసి పరికి చెరువును పరిశీలించాలని కోరారు.
పరికి చెరువును పరిశీలించిన అనంతరం ఎవరైనా కబ్జాకి పాల్పడితే చట్టపరమైన చర్యలు కచ్చితంగా ఉంటాయని హెచ్చరించారు. ఈసందర్భంగా వారు హైడ్రా, రెవిన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని సర్వే చేయిస్తామని, చెరువును కబ్జా చేస్తున్న వాళ్ళను వదిలిపెట్టే ప్రసక్తే లేదని కచ్చితంగా జైలుకు పంపిస్తామని, హద్దులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా వచ్చే బుధవారం నాడు పరికి చెరువు అంశంపైన సమావేశం నిర్వహిస్తామని, దీనికి అందరూ సహకరించాలని, పరికి చెరువు పరిరక్షణ కొరకు ఒక గ్రూప్ తయారు చేసి ఎప్పటికప్పుడు చెరువు పూడ్చివేతపై సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. పరికి చెరువును బాలకృష్ణ అనే వ్యక్తి కబ్జా చేస్తున్నాడని స్థానికులు తెలపగా బాలకృష్ణ కబ్జాచేస్తే కచ్చితంగా అరెస్టు చేస్తామని హెచ్చరించారు. జగద్గరిగుట్ట దేవాలయం స్థలంలో అక్రమంగా నిర్మాణాలు జరగకుండా



చర్యలు తీసుకుంటామని, కుల సంఘాల పేరుతో కొందరు డబ్బులు వసూలు చెయ్యడం, స్థలాలను అమ్ముకోవడం లాంటివి జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని వాటిపైన సమగ్ర సమాచారాన్ని సేకరించి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని బాధ్యులను అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, సిపిఐ నాయకులు యాదగిరి, వంశీ, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, సాయి పంతుల, ఆంజనేయులు, చారి, మహెష్, అరుణ్, బీజేపీ నాయకులు శేఖర్ యాదవ్, రాజుయాదవ్, సురేష్ రెడ్డి, స్థానిక బస్తి నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయాలు,దేవాలయ భూములు రక్షించండి.భాగ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ

సికింద్రాబాద్
కంటోన్మెంట్ జనవరి18: ప్రజాకలం

కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్ పల్లి, చిన్న తోకట్ట శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి ఆలయంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఎగ్జిక్యూటివ్ మెంబర్ టీ.ఎన్ మురారి,ఆలయ కమిటీ సభ్యులు ప్రభు గుప్తా,విజయ్ పత్రిక సమావేశంనిర్వహించారు. ఈ రెండు కారిడార్ రూట్లలో ఏళ్లనాటి దేవాలయాలు ఉన్నాయని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఎగ్జిక్యూటీవ్ మెంబర్ టీ.ఎన్ మురారి తెలిపారు.ఈ సందర్భంగా టి.ఎన్ మురారి మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజికవర్గంలో ప్యారడైస్ నుండి మేడ్చల్, జేబీఎస్ నుండి శామీర్ పేట వరకు రహదారుల విస్తరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది అని తెలియజేస్తూ ఎలివేటర్ ప్రాజెక్టు వలన సుమారు ఇరవై ఐదు పురాతన దేవాలయాలు కూల్చివేతకు గురవుతున్నాయి.రోడ్ల విస్తణ చేస్తున్న సందర్భంగా దేవాలయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మురారి



పిలుపు నిచ్చారు. రోడ్ల వెడల్పుతో దేవాలయాలను తొలగించే అవకాశం ఉందని వాటి కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించ వలసిన అవసరం ఉందని గుర్తు చేశారు. లేదంటే ఆయా దేవాలయాలకు ఎటువంటి హాని జరగకుండా చర్యలు చేపట్టి రోడ్ల విస్తరణ చేయాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేయాలని మురారి ప్రభుత్వానికి సూచించారు.ఈ సందర్భంగా ప్రభు గుప్త మాట్లాడుతూ అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు,కానీ హిందువుల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని దేవాలయాలకు హాని కలగకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత.కంటోన్మెంట్ నియోజకవర్గంలో దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని స్థానిక నేత ప్రభు గుప్త ఆవేదన వ్యక్తం చేశారు.తిరుమలగిరి మండలంలో చిన్నతోకట న్యూ బోయినపల్లి సర్వే నంబర్ 75లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించిన 23 గుంటలు భూమి విషయము హైకోర్టులో కూడా విచారణలో ఉంది. దేవాలయాలకు చెందిన భూములను తప్పుడు పత్రాలు చూపి నిర్మాణ పనులు చేపట్టారని ఆరోపించారు.వారి పై ప్రభుత్వ రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకో వల్సిన అవసరం ఉందన్నారు. కంటోన్మెంట్ బోర్డు అధికారులు ఆలయ భూముల్లో నిర్మాణాలు చేపట్టేందుకు ఎలా అనుతి ఇచ్చారో తెలియజేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.తర్వలోనే అధికారులు ఆయా భూము ల్లో జరిగిన అక్రమాల పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన నిజనిజాలు వెలుగులోనికి తీసుకురావాలని ప్రభు గుప్తా కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేత మన్నే శ్రీనివాసు, అర్జున యాదవ్,ఏ.నరేష్ యాదవ్,ఇటుక గోపి,అనిల్,మహేష్,కొండల్ యాదవ్,జ్ఞాన ప్రకాష్, మధు,విజయ్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి సానిటేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో త్రిబల్ అర్ (అర్ అర్ అర్) వస్తువుల సేకరణ

మల్కాజిగిరి,జనవరి18,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్, మల్కాజ్గిరి కాలనీలలో సందేశం సిబ్బంది ప్రత్యేక వానంతో త్రిబుల్ ఆర్ వస్తువులను శనివారం సేకరించారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ వస్తువులు,పాత పుస్తకాలు, పాత సైకిళ్లు,ప్లాస్టిక్ బాటిల్లు, బట్టలు కాలనీ అసోసియేషన్ వారి సహకారంతో ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి సంతోషం విభాగం ప్లాంటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి నాగరాజు సానిటరీ సూపర్వైజర్ గిరి,వసంత ఎస్ఎఫ్ఎ,శానిటేషన్ సిబ్బంది వీధి వీధి తిరిగి ప్రచారాన్ని చేస్తూ కాలనీలోని ఇండ్ల యజమానులు ఇచ్చిన వివిధ రకాల త్రిబుల్ ఆర్ కు సంబంధించిన వస్తువులను సేకరించినట్లు వారు తెలిపారు.పాత సైకిల్లు, కూలర్స్,పుస్తకాలు,ప్లాస్టిక్ బాటిల్స్,మల్కాజిగిరి లో ఏర్పాటు చేసిన త్రిబుల్ ఆర్ సెంటర్ కు తరలించారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com